స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 93 : : హైదరాబాద్, మంగళవారం 11 - 4 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

బొంబాయి కార్పొరేషన్ సమావేశంలో గందర్గోళం

బొంబాయి, ఏప్రిల్ 10

బొంబాయి, మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ ఎన్నికకు నేడు ప్రత్యేక సమావేశం జరిగినప్పుడు 25 నిమిషాలపాటు ఇంగ్లీషు భాష వాడకాన్ని గురించి గందరగోళ పరిస్థితి ఏర్పడినందున సభాధ్యక్షత వహించిన శ్రీ వి. ఎన్. దేశాయి సమావేశాన్ని గురువారంవరకు వాయిదా వేశారు. మున్సిపల్ సెక్రటరీ అశెండాను ఇంగ్లీషులో చదువ ప్రారంభించగా మేయర్ పదవికి పోటీ చేస్తున్న సోషలిస్టు, కార్పొరేషన్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు అగు ఫెర్నాండెజ్ అభ్యంతరం తెలుపడంతో గందరగోళం ప్రారంభమైనది.

101386

మైసూరు తాత్కాలిక గవర్నరుగా శ్రీమంగళదాస్ పక్వాసా ప్రమాణస్వీకారం

బెంగుళూరు, ఏప్రిల్ 10: మైసూరు గవర్నర్ శ్రీజయచామరాజ ఒడయర్ పదివారాల విదేశ పర్యటన సమయంలో గవర్నర్ విధుల్ని నిర్వహించేందుకు నియమింపబడిన శ్రీమంగళదాస్ పక్వాసా నేడు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి శ్రీఎట్టి తదితర మంత్రుల సమక్షంలో జస్టిస్ సిట్టూర్ శ్రీనివాసరావు ప్రమాణం స్వీకరింపజేశారు. ఈ సమయమే శ్రీఒడయర్ తన విదేశ పర్యటనకై బయలుదేరి బొంబాయి వెళ్లారు. శ్రీపక్వాసా, శ్రీఎట్టి ఆయనకు వీడ్కోలిచ్చారు.

మూడోప్రణాళిక ఖర్చు అంచనాలో మరో 200 కోట్ల హెచ్చింపు

మే ఆఖరుకు జాతీయాభివృద్ధి మండలి పరిశీలన

వ్యవసాయ, విద్యుచ్ఛక్తి రంగాల్లో టార్గెట్ల పెంపుదల కూడా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

గత యేడాది ప్రచురించబడిన మూడో పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో పేర్కొనబడిన పెట్టుబడి అంచనా, లక్ష్యాలు అధికము చేయబడినట్లు ప్లానింగ్ కమిషన్ ప్రకటనవల్ల తెలుస్తున్నది. ఈ ప్రకటన ప్రకారం మూడో ప్రణాళిక పెట్టుబడి మొత్తము రు. 10200 కోట్లనుండి రు. 10400 కోట్లకు పెంచబడింది. అలాగే ప్రభుత్వ రంగంలో పెట్టుబడి మొత్తం రు. 6200 కోట్ల నుండి 6500 కోట్లకు, ప్రయివేటు రంగంలో పెట్టుబడి అవకాశం 4 వేల కోట్లనుండి 4.00 కోట్లకు పెంచబడింది కూడా.

మూడోప్రణాళికకు చెందిన యీ అంతిమ అంచనా ముసాయిదా-జాతీయ అభివృద్ధి కౌన్సిల్ మే 30, 31 తేదీల్లో పరిశీలిస్తుంది. ఈ మార్చబడిన ముసాయిదాకు చెందిన ప్లానింగ్ కమిషన్ ప్రకటన ప్లానింగ్ శాఖకు చెందిన ఎం. పి. ల సలహా సంఘానికి నేడు అందజేయబడింది.

ప్రభుత్వ రంగములో అంచనా వేయబడిన ఖర్చు మొత్తము రు 7500 కోట్లనుండి 1200 కోట్లు ప్రస్తుత సంవత్సరము అంచనాకు చెందుతుంది. జనవరిలో జాతీయాభివృద్ధి మండలి సమావేశమై ప్రభుత్వ రంగములో ఖర్చు అంచనా 8వేల కోట్లు ఉండాలని అవసరాల్నిబట్టి నిర్ణయించి తే డాగా ఉన్న 600 కోట్ల ధనం సేకరణ విధానాలను ఆలోచించేందుకు ఒకకమిటీని వేసింది. ఈకమిటీ గతవారంలో సమావేశమై శాస్త్రీయ ప్రతిపాదనలు కొన్నిచేసింది ఈ ప్రతిపాదనలు మే 17న తిరిగి కమిటీ సమావేశమైనప్పుడు నిర్ధారించబడుతాయి.

ఈ మార్చబడిన అంచనాలప్రకారం వ్యవసాయానికై 47 కోట్లు ఎక్కువగా ఖర్చుకాగలవు. అయినా ఎక్కువ గణనీయమైనఉత్పత్తి పెరుగుదల ఆశించబడలేదు. చెరకు, నూనె విత్తులు, ప్రతి ఉత్పత్తుల్లో అధిక్యం సూచించబడుతున్నది.

పారిశ్రామికరంగంలో టార్గెట్లేమీ మారలేదని నేటిప్రకటనలో ఉంది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో మాత్రం ముసాయిదా అంచనా 6 మిలియన్ కిలోవాట్లు కాగా యిప్పుడీ అంచనా 6.9 మిలియన్ కిలో వాట్లకు పెంచబడింది. రవాణా సౌకర్యాల విషయములో కూడా టార్గెట్లు పెంచబడ్డాయి.

మోసపు వివాహ విషయంలో క్రిందికోర్టు విచారణపై స్టే

హైదరాబాదు, ఏప్రిల్ 9

తన వివాహ విషయంలో మోసం చేసినట్లారోపిస్తూకుమారి పంకజం, వేణుగోపాల్ అనువారిపై తెచ్చిన కేసునందర్భంగా శ్రీ వేణుగోపాల్ పెట్టుకున్న పునర్విచారణ అర్జీని ఆమోదించి హైకోర్టు న్యాయమూర్తి షర్ఫుద్దీన్ అహ్మద్ ఆ కేసును 6వ నగర న్యాయమూర్తి శ్రీమతి డి. మంగళాంబ విచారణ జరుపకుండా నే ఉత్తర్వు జారీచేశారు.

వేణుగోపాల్ తనను వివాహము చేసుకుంటానని వాగ్దానం చేసి వేరొకతెను పెండ్లాడి తనను మోసంచేశాడని కుమారి పంకజం నిందారోపణచేసింది. వేణుగోపాల్ పంకజం దగ్గరనుండి స్నేహంగా నున్నప్పుడు కొంతడబ్బు కూడా తీసుకున్నాడట. కాని అతను ఆమె కేమాత్రం తెలియనీయకుండా 1959 సెప్టెంబర్‌లో వేరొకతెను వివాహం చేసుకున్నాడట

హైకోర్టులో 6వ నగర న్యాయమూర్తి ప్రాసిక్యూషనులోపేర్కొన్న పాతుల విచారణ పూర్తికాక ముందే అదనముగా మరికొందరు పాతులను విచారించుటకు అనుమతించి నందున వేణుగోపాల్ హైకోర్టులో తన వ్యతిరేకతను తెలుపుకూ అర్జీని దాఖల్ చేశాడు.

పునర్విచారణ అర్జీ తీర్పుగు వరకు క్రింది న్యాయస్థానం విచారణ నాపాలని శ్రీ షర్ఫుద్దీన్ స్టేఆర్డర్ నిచ్చారు.

రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ వి. రంగారెడ్డి యీనెల 8నయాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి దృశ్యం.

అల్జీరియా పోరాటానికి యుగోస్లావియా పూర్తిబలం

ట్యూనీషియా అసెంబ్లీలో మార్షల్ టిటో ప్రసంగము

ట్యునిస్, ఏప్రిల్ 10

అల్జీరియాప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటాన్ని యుగోస్లావియా పూర్తిగా బలపరుస్తుందని మార్షల్ టిటో నేడిక్కడ అన్నాడు.

ట్యునీషియా జాతీయ అసెంబ్లీలో యుగోస్లావియాఅధ్యక్షుడు మార్షల్ టిటో ప్రసంగిస్తూ అల్జీరియా ప్రజల నిజమైన ప్రతినిధులతో అల్జీరియా స్వయం నిర్ణయాధికారము, స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతలపై తక్షణమే ఒప్పందము కుదుర్చుకోవలసిన తరుణమిది అని యుగోస్లావియా భావిస్తున్నదన్నాడు.

ఈ సమావేశములో అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ నాయకుడు ఫర్హత్ అబ్బాస్ కూడాహాజరైఉన్నాడు

అల్జీరియా స్వయం నిర్ణయాధికారపు హక్కును యుగోస్లావియా గుర్తించినందుననే అల్జీరియా-ఫ్రెంచి ప్రతినిధుల సమాలోచనలకు యుగోస్లావియా స్వాగతము తెలిపింది. అయితే ఇప్పటివరకూ ఆ సమాలోచనలు జరుగనేలేదు. హింసాపద్ధతివల్ల యుగోస్లావియా స్వాతంత్ర్య పోరాటము ఆగిపోదు అని మార్షల్ టిటో అన్నాడు. ఏడేళ్ళనుండి కొనసాగింపబడుతున్న అల్జీరియా స్వాతంత్ర్య పోరాటమే దాని లక్ష్య స్థిరత్వానికి నిదర్శనమనికూడా ఆయన అన్నాడు.

ప్రస్తుతము టిటో ట్యునీషియాలో పర్యటిస్తున్నాడు. టిటో తన ప్రసంగములో వలస రాజ్యతత్వాన్ని పూర్తిగా తొలగించాలని నిరాయుధీకరణ సాధించబడాలనీ, అణ్వస్త్ర ప్రయోగాలను నిషేధించాలనీ కోరాడు.

కాంగోలో వలస రాజ్యతత్వవాదులను వారిని బలపరిచే వారిని మార్షల్ టిటో నిరసించాడు ఆఫ్రికాలోదాస్య నిర్మూలనను అవిధంగా వారు ఆలస్యం చేస్తూ ఆఫ్రికాలోను తద్వారా ప్రపంచంలోను శాంతికి భంగం వాటిల్లజేస్తున్నారని టిటో అన్నాడు. స్వతంత్ర దేశాలకూ కాలనీ దేశాలకు మధ్య అంతర్జాతీయ సంస్థల్లో సన్నిహిత సంబంధాలుండడం అవసరమని ఆయన పేర్కొన్నాడు.

'సూరీట్రాన్స్‌మిషన్' సూత్రం

తొలి రైలింజను తయారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

భారతదేశంలో కనుగొనబడిన సూరీ ట్రాన్స్‌మిషన్ సూత్రంప్రకారం తయారైన తొలి డీసెల్ రైలింజను యీ నెల 11వతేదీన బొంబాయికి వస్తుంది

భారతప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం భారత రైల్వేల వాడకం నిమిత్తం పశ్చిమజర్మనీ వ్యాపార సంస్థ నిర్మిస్తున్న అట్టి ఏడు రైలింజన్‌లలో ఇదిమొదటిది ఈ కొత్త రైలింజనును మొదట్లో నిల్చిందికి తర్వాతను ఇచ్చేనిమిత్తమూ ప్రయోగాలు చేసేనిమిత్తమూ ఉపయోగిస్తారు.

మంత్రివర్గ విస్తరణ విషయంలో ఒకటి, రెండురోజుల్లో నెహ్రూ లేఖ

ప్రధానమంత్రి సలహా అక్షరాలా పాటించబడునని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 10

రాష్ట్ర మంత్రివర్గ విషయాలపై ప్రత్యేకంగా విస్తరణను గురించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నుండి ఒకటి, రెండు రోజుల్లో ఒక లేఖ రాగలదని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిచట తెలిపారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఆహ్వానముపై ఢిల్లీకివెళ్ళి మంత్రివర్గ విస్తరణ విషయాన్ని చర్చించి ఆయన నేడే అచటినుండి తిరిగి వచ్చారు. వచ్చీరావడముతో విలేఖరులతో ముచ్చటిస్తూ పై విషయాన్ని వెల్లడించారు.

నెహ్రూ సలహా యేరైనా అదే అంతిమ నిర్ణయముగా అనుసరింపబడగలదని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మంత్రివర్గ విస్తరణ విషయమై ఆంధ్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ యిరువర్గాల మధ్య కుదిరిన ఒడంబడికకు పూర్వపు, తర్వాతి పరిస్థితులను తాను ప్రధానికి తెలియజేసినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఈ ఒడంబడిక కుదిరిన తర్వాతే రెండువారాల క్రితము సామరస్య సాధనకు శ్రీయుతులు ఎమ్. వి. కృష్ణప్ప, శ్రీ రాంరెడ్డి ప్రయత్నించారు.

"అన్ని విషయాలు చర్చించిన తర్వాత ఒడంబడిక కుదిరినందున, ఆ ఒడంబడిక విషయములో భేదాభిప్రాయాలకు ఆస్కారం లేదు తాను సూచించిన ముగ్గురు మంత్రులను శ్రీ సంజీవయ్య మంత్రివర్గములోకి తీసుకోవాలని అందు ఒక పరతు అయినా యిపుడీసమస్య ప్రధాని ముందుకు వెళ్ళింది కనుక వారి సలహాకై నిరీక్షిస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఏప్రిల్ 1న ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిని, తదితర కాంగ్రెస్ నాయకులను కలుసుకొని సామరస్య సూత్రంపై తన అభిప్రాయాలను చెప్పారు. ఢిల్లీ నుండి మద్రాసునకు వెళ్ళుతూ బేగంపేటలో కొద్ది సేపు ఆగినపుడు శ్రీ సంజీవయ్య విలేఖరులతో మాట్లాడుచు నెహ్రూ లేఖకై నిరీక్షిస్తున్నట్లు తెలిపి యుండిరి. నెహ్రూ పిలుపుపై ఢిల్లీకి వెళ్ళిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 8న ఆయనను కలుసుకున్నారు. తాను ప్రధానికి తనకు సమ్మతమైన మంత్రుల జాబితాను సమర్పించినట్లు కొన్ని పత్రికలందు ప్రచురితమైన వార్తను శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖండించారు

శామ్యూల్ హానిమన్ 206వ జయంతి

హైదరాబాదు, ఏప్రిల్ 10

హోమియోపతి వైద్య మూలపురుషుడు డా॥ శామ్యూల్ హానిమన్ 206వ జయంతి సందర్భంలోయికడ నేడు ఆంధ్రప్రదేశ్ హోమియోపతి అసోసియేషన్ తెలంగాణ ప్రాంతశాఖ ఆధ్వర్యాన జరిగిన సభకు ఇండియన్ మెడిసిన్‌బోర్డు ప్రత్యేకాధికారి శ్రీ రామచంద్ర ఆస్థానా అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు టి. వి. శేషాచారి, యం. వి. రాఘవాచారి, ఎ. బ్రహ్మానందం మొదలయిన ప్రముఖులు

దారానౌకాప్రమాదంలో మృతులసంఖ్య 212

బహరీన్, ఏప్రిల్ 10

అగ్నిప్రమాదంలో చిక్కుకొని నేడు 60 అడుగుల లోతు నీటిలో మునిగిపోయిన బ్రిటిష్ నౌక దారాలోఉన్న ప్రయాణికుల్లో చనిపోయినవారి సంఖ్య 212అని యీరాజ్యాధికారులు ప్రకటించారు.

శనివారంవాడు ప్రేలుడు సమాదము జరిగి నౌక నిప్పంటుకుంది.

నేడు మునిగి పోయినదారా నౌక భీమా విలువ 785000 పౌన్లు స్టెర్లింగ్ ఈ ప్రమాదముపై లండన్‌లో బహిరంగ విచారణ జరిపించాల్సింది లేదని నివేదించేందుకు రేపు ఒక బ్రిటిష్ ఉన్నత ఇంజనీర్ ప్రమాద స్థలానికి పంపబడుతున్నాడు.

ఈ నౌకలో ప్రముఖు లెవ్వరూ ప్రయాణము చేయడము లేదు కాబట్టి ఒక బాంబు ప్రయోగము యీదుర్ఘటనకు కారణమన్న వదంతులు ఖండింపబడుతున్నాయి.

నౌకమీద ప్రయాణికులు 590 మంది, నావికులు 180 మంది, విశిష్టులు 60 మంది ఉన్నప్పుడు యీ ప్రమాదము జరిగింది.

(తొలివార్త 2వ పేజీలో - సం॥)

హోమియోపతి వైద్య మూలపురుషుడుగురించి వివరించి ప్రభుత్వం ఈ వైద్యానికి పోత్సాహమివ్వాలన్నారు. డా. బ్రహ్మానందం చేసిన ప్రసంగంలో హోమియో డిస్పెన్సరీలు నగరంలో తెరవాలని, దీనిని వృత్తిగా స్వీకరించిన వైద్యులకు శిక్షణ యివ్వడానికి కేంద్రాలను నెలకొల్పాలని కోరారు. వ్యాధులతో పీడించబడే పేదలు తమ రుగ్మతనుపోగొట్టుకొనుటకు అందుబాటులో వుండే వైద్యమిదేనని ఆయన పేర్కొన్నారు.

కాల్ టెక్స్ కంపెనీలో భారతీయ ఉద్యోగుల రిప్రెంచిమెంటు

విదేశీ నూనె కంపెనీల్ని జాతీయంచేసే లోచనలేదని మంత్రి శ్రీ మాలవీయ ప్రకటన

లోకసభలో ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

భారతదేశంలోని విదేశీ సంస్థలు భారతీయుల్ని ఉద్యోగులుగా నియమించుకోడంలో అనుసరిస్తున్న విధానంపై నేడు లోకసభలో ఆందోళన వెల్లడించబడింది.

కాల్ టెక్స్ కంపెనీలోని పలువురు భారతీయోద్యోగులకు రిప్రెంచిమెంటు నోటీసులు యివ్వబడిన విషయంపై శ్రీసాధనాగుప్త నేడు లోకసభలో తన ఆందోళన వ్యక్తపరిచారు.

కేంద్రగనులుచమురుశాఖలమంత్రి శ్రీ మాలవీయ జవాబిస్తూ అఫలానా సంస్థ ఏ వర్గంవారిని ఉద్యోగులుగా ఉంచుకోవాలి అన్న విషయం తేల్చుకోడం ఆసంస్థ పరిపాలకవర్గం బాధ్యత అని అన్నారు. దీనిపై విదేశీ సంస్థలు భారతీయులకు ఉద్యోగాలివ్వడంలో అనుసరిస్తున్న విధానంపై పలు ప్రశ్నలు వేయబడ్డాయి. శ్రీ మాలవీయ జవాబు ఏమీ సంతృప్తికరంగా లేక అనుబంధ ప్రశ్నలు తలెత్తాయి. ఒకదశలో స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ భారత దేశంలోని విదేశీ సంస్థల ఉద్యోగ నియామక విధానాన్ని సృష్టీకరించాల్సిందిగా మంత్రిని కోరారు ముడుపు వాణిజ్య పరిశ్రమల మంత్రిగా శ్రీ టి.టి.కృష్ణమాచారి ఉన్నప్పుడు యిటువంటి ప్రశ్ననే సభ్యులు వేయగా ఎక్కువగా భారతీయులే ఉద్యోగాలలో నియమించుకోవాల్సిందని విదేశీ సంస్థలకు ప్రభుత్వం తెలుపుకున్నదని జవాబిచ్చి ఉన్నారు. అయితే యిప్పుడు కూడా ఈ వెనకటి విధానమే సాగుతున్నదని మంత్రి జవాబువల్ల తెలుస్తున్నదని శ్రీఅనంతశయనం అయ్యంగార్ పేర్కొన్నారు

శ్రీ మాలవీయ జవాబిస్తూ పెట్రోలియం వస్తువుల ధరలు తగ్గించాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నందున కాల్ టెక్స్ కంపెనీ యిప్పుడున్నంతమంది ఉద్యోగుల్ని భరించలేక కొందరిని తీసివేస్తుండవచ్చునన్నారు. అయితే యీ తగ్గింపు భారతీయులపట్లనే జరగాలా అని శ్రీ అనంతశయనమయ్యంగార్ అన్నారు. అప్పుడు శ్రీ మాలవీయ "అదంతా ఆ కంపెనీ ఇష్టం, నాకేమీ తెలియదు..." అన్నారు తర్వాత మాటలు సభలో రేగిన నిరసన శబ్దాలమధ్య వినపడలేదు.

మళ్ళీస్పీకర్ కల్పించుకొనిపదే నా కొంత కంట్రోలు లేకపోతే విదేశీ సంస్థలు పూర్తి భారతీయుల్ని తొలగించే ప్రమాదం ఉంటుందేమో అన్నారు.

శ్రీ మాలవీయ: పరిస్థితి వివరించాను కదా. ఇతర కంపెనీల్లోవలె కాల్ టెక్స్ కంపెనీలో కూడా ఎక్కువమంది భారతీయులే ఉన్నారు. అందువల్ల రిప్రెంచిమెంటువస్తే ఎక్కువగా మన వారికే తగులుతుంది. కొద్దిమంది ఉన్నత స్థాయి ఉద్యోగులే విదేశస్థులున్నారు. ఈ ఉన్నత స్థాయి వారివల్ల జరిగే వ్యయంకూడా తగ్గించాలని కాల్ టెక్స్ కంపెనీ ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

హేంబారువా: ఈ రిప్రెంచిమెంటుమ గురించి కాల్ టెక్స్ కంపెనీ తదితర సంస్థలు ప్రభుత్వానికి తెలిపాయా?

స్పీకర్: ముఖ్యంగా భారతీయుల్నే ఎందుకు తొలగిస్తున్నారని మంత్రి అడిగారా?

మాలవీయ: అడగలేదు. వారేమి తలపెట్టినదీ స్పష్టమైన నివేదిక అందలేదు.

టి.వి. విఠల్ రావు: ఈపరిస్థితుల్లో విదేశీ నూనె కంపెనీల్ని ప్రభుత్వము జాతీయం చేస్తే పోదా?

మాలవీయ: అవగాహనదమీలేదు.

విఠల్ రావు: ఎందువల్ల?

స్పీకర్: సభ్యులు తమ అభిప్రాయాన్ని ప్రభుత్వముమీద బలవంతాన రుద్దరాదు. ప్రభుత్వమే తన నిర్ణయాన్ని తీసుకోవాలి.

టాగూరు శత వార్షిక జయంతికి మే 8న సెలవు

జంట నగరాల్లో మే 11నకూడా

హైదరాబాద్, ఏప్రిల్ 10

రవీంద్రనాథ్ టాగూరు శతవార్షిక జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం మే 8వ తేదీ సోమవారం నాడు దేశమంతటా సెలవు ప్రకటించింది కనుక ఆ తేదీన రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్నంటినీ మూసివేస్తారు.

టాగూరు శత వార్షిక జయంత్యుత్సవాలు హైదరాబాదు నగరంలో మే 11వ తేదీన జరుగుతాయి. కాబట్టి ఆనాడు నగరంలోని (సికింద్రాబాదుతో సహా-) ప్రభుత్వ కార్యాలయాల్నింటికి సెలవు వుంటుంది

బక్రీద్ నాడు సెలవు

ఈ దుల్జాహా (-బక్రీద్-) సందర్భముగా మే 26వ తేదీ శుక్రవారం (-5 జేష్ఠ 1883 శ. సం-) నాడు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాన్నిటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బులవు ప్రకటించింది.

అజ్మీర్ కుస్తీ చాంపియన్ షిప్ పోటీలకు హైదరాబాదు మల్లులు

హైదరాబాదు, ఏప్రిల్ 10

అజ్మీర్ (రాజస్థాన్)లో ఏప్రిల్ 19 నుండి జరుగు ఇండియన్ స్టయిల్ కుస్తీ 4వ వార్షిక ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనుటకు ఆంధ్రప్రదేశ్ కుస్తీ అసోసియేషన్ పూరణ్, తుల్సీరాం, హాజీ, బాబూ, బాబా మానిక్, నారాయణ జాగ్రుండే అను 7 గురు మల్లులను ఎంపిక చేసుకుంది.

ఈ మల్లుల జట్టు ఏప్రిల్ 15న హైదరాబాదు నుండి బయలు దేరి అజ్మీర్ వెళ్ళగలదు జట్టుకు మేనేజర్ గా శ్రీ మూర్తిరావు వుంటారు. శ్రీ సర్వర్ ఖాన్ కోచ్‌గా వ్యవహరిస్తారు

దక్షిణాఫ్రికాపై ఆంక్షల విధింపు

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక రాజకీయ సంఘంలో ఆఫ్రికా తీర్మానం ఆమోదం

న్యూయార్క్, ఏప్రిల్ 10

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక రాజకీయ సంఘం నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది-

అయితే ఈ తీర్మానం ప్లీనరీ సమావేశంలో బలం సంపాదించేటట్లు తగాటట్ల సంఖ్యలేదు ఈ తీర్మానం ఆమోదింపబడినప్పుడు దక్షిణాఫ్రికాతో సహా 7 దేశాలు గైర్‌హాజరైనాయి.

తీర్మానం ప్రకారం సూచింపబడిన చర్యలు ఇవి:

సమితి సభ్యదేశాలు దక్షిణాఫ్రికాతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలి, దక్షిణాఫ్రికా నౌకల్ని తమ రేవులకు రానీయరాదు, దక్షిణాఫ్రికా వస్తువుల బహిష్కరణ, దక్షిణాఫ్రికాకు వస్తువుల్ని ఎగుమతి చేయరాదు, దక్షిణాఫ్రికా విమానాల్ని తమ విమానాశ్రయాలలో దిగనీయరాదు తమ దేశాల మీదుగా ఎగురనీయరాదు.

ఈ ఆంక్షల తీర్మానాన్ని ఆఫ్రికన్ దేశాలు ప్రతిపాదించాయి. పై చర్యలను సూచిస్తున్న కీలక భాగాన్ని 41 దేశాలు ఆమోదించగా 32దేశాలు వ్యతిరేకించాయి. 21 దేశాలు ఓటు చేయలేదు. మిగిలిన మొత్తం తీర్మానమంతా 47 ఓట్లు అనుకూలముగా 29 ఓట్లు వ్యతిరేకంగావచ్చి ఆమోదింపబడింది. 12 దేశాలు ఓటు చేయ

జూబిలీ హాలు ఉపయోగమునకనుమతి

ప్రయివేటు వ్యక్తులు, సంస్థలకు యివ్వకుండా ప్రభుత్వఉత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్ 10

ప్రయివేటు వ్యక్తులు, సంస్థలచే నిర్వహింపబడే కార్యక్రమాల నిమిత్తమై హైదరాబాదు, పబ్లిక్ గార్డెన్సులోని జూబిలీ హాలు ఉపయోగానికి సంబంధించి, ప్రభుత్వంతిరుగవుత్తరువులు చేసింది ఇవితక్షణమే అల్లోకివస్తాయి.

(అ.) ప్రయివేటు వ్యక్తులు, లేదా సంస్థ ఉపయోగార్థం జూబిలీ హాలును సాధారణంగా ఇవ్వకూడదు.

(ఆ.) అయితే ప్రత్యేక సందర్భాలలో యీ హాలులోగాని లేదా దీనికి సంబంధించిన భవనంలోగాని సభలు, సమావేశాలు జరుపుకోవడానికి ప్రయివేటు వ్యక్తులు, లేదా సంస్థలకు అనుమతి యిచ్చినట్లయితే అందుకు రోజుకు లేక అంతకంటె తక్కువ కాలానికి రూ. 10/లు చొప్పున అద్దెను ముందుగానే వసూలు చేయాలి. అంతేగాకుండా నిర్ణీత రేట్ల ప్రకారం, విద్యుచ్ఛక్తి ఫర్నీచర్ ఉపయోగానికి వేరే ఛార్జీలు తీసుకోవాలి ప్రభుత్వానికి ప్రత్యక్షంగా కాకుండ పరోక్షంగానైనా సంబంధమున్న కార్యక్రమాలను మాత్రమే జరుపుకోవడానికి యీ హాలులో అనుమతి ఇవ్వబడుతుంది.

నగరంలో రోడ్లు, లైట్లు, ఇతర పారిశుద్ధ్య సౌకర్యాలు

కార్పొరేషన్ వర్క్స్ కమిటీచే 6లక్షల 88వేల కేటాయింపు

హైదరాబాద్, ఏప్రిల్ 10

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పనుల ప్రత్యేక సంఘం గత నెల 29, 30 తేదీలలోను ఈనెల 1వ తేదీన శ్రీ రంజిత్‌సింగ్ అధ్యక్షతన సమావేశమై ఆయా పనులు నిర్వహించుటకు పొమ్మును మంజూరు చేసింది.

సిమెంట్ కాంక్రీట్, కంకర, దుమ్ములేవని రోడ్లు ఈక్రింది ప్రాంతాలలో నిర్మించుటకు వాటి మరమ్మత్తులకు రూ. 3,85,017లు కేటాయించబడ్డాయి.

ఇడి బజార్, అంగంమఠం, పత్తర్ గట్టి, పాలిబండా, బాలాగంజ్, చంచల్‌గూడ, మొఘల్‌పురా, మలేపల్లి, నాంపల్లి, ఆగాపురా, గాంధీభవన్, కుత్బీగూడ, అమీర్‌పేట్, సోమాజీగూడ, గవాడీగూడ, బేగంబజార్, హైకోర్టు, దూద్ బౌలీ, చార్‌మహల్, ఉందానగర్, పలుస్సేనీఆలం, ఆజంపురా, యాకుత్‌పురా, ముషీరాబాదు దబీర్‌పురా, కాజీపురా ప్రాంతాలు.

పాలిబండా, ఇడిబజార్, బాలాగంజ్, చంచల్‌గూడా, మొగల్‌పురా, సోమాజీగూడా, గన్‌ఫౌండ్రీ జాంబాగ్, అంబర్‌పేట, చాదర్‌ఘాట్, హైకోర్టు, ఉందానగర్, చెలాపురా, దబీర్‌పురా, కాజీపురా, మైసారం ప్రాంతాలలో మురుగునీరు పారుదలకే గ్వాట్లుకేయుటకురూ. 1,21,434లు కేటాయించబడినవి.

ఇడిబజార్, అమీర్‌పేట, గోల్కొండ, గవాడీగూడా, చాదర్‌ఘాట్, బేగంబజార్, జుమ్మెరాత్ బజార్, రజ్జాక్‌ఖాన్‌పేట, చెంచల్‌గూడా ప్రాంతాలలో వీధిదీపాలు అమర్చుటకు రూ. 82,680లు కార్పొరేషన్ వర్క్స్ స్పెషల్ కమిటీ మంజూరుచేసింది.

నగరంలో జనసాంద్రత యెక్కువగావున్న తావులలో 41 మరుగుకొండ్లు (యూరినల్స్), 6 పాయిఖానాకొండ్లు (లెట్రిన్‌లు) నిర్మించుటకురు. 1,19,310 కేటాయించబడినవి.

ఇవేకాకుండా పాలిబండాబస్తీలో చిల్డ్రెన్స్ హోమ్, వరండా, హాల్, సోమాజీగూడా బస్తీలో కమ్యూనిటీహాల్, ఖైరతాబాద్‌లో పెవిలియన్ నిర్మించుటకురు. 18,657లు ఖైరతాబాద్ పెవిలియన్ నిర్మాణం పూర్తిచేయుటకు రు. 16,800లు సమావేశంలో మంజూరుచేయబడినవి.

సెంట్రల్ రైల్వే
నో టీసు
ఇరుమూడు ముగా ప్రయాణీకులకు తెలియజేయునదేమనగా 1961 వ సం॥ము జూన్ 1 వ తేదీ నుండి లగ్జరీకి ఉచిత అలవెన్సు పొందుటకుగాను అమలులోనున్న సీజన్ టిక్కెట్లు రద్దు చేయబడును
లగ్జరీ బుకింగ్ వ్యక్తిగతమైన సీజన్ టిక్కెట్లపిన యిచ్చుట ప్రవేశపెట్టబడును.

నేటి రాత్రి

సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
అలంకార్ - నిజాం॥ బాద్
ఆటలు: 6-15, 9-30.
మరియు రామా॥ వరంగల్
(Trupix) విజయ విడుదల.

బర్మాలో తెరన్ తిరుగుబాటుదారుల చర్యలు

రంగూన్, ఏప్రిల్ 10

రంగూన్‌కు 75 మైళ్ళ దూరములోనిశాంతి నగరంమీదికి దాడిచేసిన 150 మంది తెరన్ తిరుగుబాటు దార్లను ప్రభుత్వ దళాలు మొన్న రాత్రి ఒక గంటసేపు పోరాడి వెళ్ళగొట్టాయని మొన్న యిక్కడకు వార్త చేరింది

ప్రత్యేక తెరన్ రాష్ట్రం కొరకు ఆందోళన చేస్తున్న ఈ జాతీయులు పెట్టిన మంటలవల్ల 33 ఇండ్లు దగ్ధమైనవి. దీనివల్ల 37 వేల పౌనులు నష్టమైందని, యే ఒక్కరూ మృత్యువాతకు గాని, గాయాలకుగాని గురి కాలేదని, తుపాకి శబ్దాల ధ్వనులవల్ల ఆదనుకు యిద్దరు మృతిచెందారని తేలుస్తున్నది.

వైశాఖ పండుగ మేళాకు పరీక్షలు ఆటంకం కారాదు

సిఖ్ విద్యార్థుల అభిప్రాయం

హైదరాబాదు, ఏప్రిల్ 10

వైశాఖ పండుగ, పరీక్షలు ఒకే సమయములో తటస్థపడకుండా, చూడవలసిందని సిఖ్ విద్యార్థుల ఫెడరేషన్ నన్న రాష్ట్ర విద్యామంత్రికి ఒక విజ్ఞప్తి చేసింది. ఈ రాష్ట్రములో యీ పండుగకు ప్రత్యేక స్థానమున్నదని, యీ సందర్భములో మేళా నిర్వహించబడుతుందని, పరీక్షల నిమిత్తము తమ శాలాన్ని చదువులకు వినియోగించే పక్షంలో తాము ఉత్సవములో పాల్గొనుటకు వీలు వుండదని విజ్ఞప్తిలో ఫెడరేషన్ పేర్కొన్నది.

దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్‌గా నోదీన్‌దియమ్ ఎన్నిక

సైగాన్, ఏప్రిల్ 10

దక్షిణవియత్నాం ప్రజాస్వామిక నిర్మాత కమ్యూనిస్టు వ్యతిరేక ప్రెసిడెంట్ నోదీన్‌దియం నిన్నటి ఎన్నికలలో తిరిగి గెలుపొంది అధికారంలోకి వచ్చినది అధికారిక్యా ప్రకటించబడింది.

1956 లో రెఫరెండమ్ ద్వారా అతడు ప్రెసిడెంట్ పదవిని స్వీకరించారు. ఇపుడు ప్రెసిడెంట్‌గా ఎన్నికైనందున ఆయన మరో 5 సంవత్సరాలు అధికారము చెలాయిస్తారు.

మటంపల్లిలో ఆరుబయలు రంగస్థలం

నల్లగొండ, ఏప్రిల్ 10

హుజూర్‌నగర్ పంచాయతీ సమితికి చెందిన మటంపల్లి గ్రామ పంచాయతి నిర్మించ సంకల్పించిన ఓపెన్ ఎయిర్ థియేటర్ (ఆరుబయలు రంగస్థలము) కట్టడానికి అయ్యే మొత్తము రూ. 1,150 లను రాష్ట్ర ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది.

థియేటర్‌కు స్థలము సమకూర్చుటము వేదిక నిర్మించుటము మొదలైన వాటి విషయములో గ్రామస్తులే కృషి చేస్తారు.

[illegible] 1-4-1961 [illegible] (శాలివాహన శకము [illegible] 31-1-1889) [illegible] 1-4-1961 మంగళవారము

"నారుడు దరిద్రగతి నిచ్చు ననంగ వలవ దేవ ప్రజనయి పొడమెడఁ గాన యేరు నన్నుఁగనుచున్న నది మోక్షణంబు సేయు వాళ పడ నట్టులగుటఁ బ్రజాభియుక్తి"

— భారతము (శాంతి

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35230

11 ఏప్రిల్ 1961

మంగళవారము

మరికొన్ని కొత్త రైల్వేలైనులు

రెండు మూడురోజుల క్రిందట మద్రాసులో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ భారత రైల్వే శాఖ ఉపమంత్రి యస్. వి. రామస్వామి గారు కొన్ని ముఖ్యమైన వివరాలను వెల్లడించినారు. ఈ వివరాలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ ఉపయోగకరమైనవి కాని, ఆసక్తిని కలిగించేవి కాని యేమీలేవని చెప్పవచ్చును.

యాభై కోట్ల రూపాయల ఖర్చుతో దేశములోని వివిధ ప్రాంతాలలో 700 మైళ్ల 16 కొత్త లైనులను ఏర్పాటుచేసే పథకాన్ని ఒక దానిని రైల్వే శాఖ ప్రణాళికా సంఘం వారికి సమర్పించినట్లు ఆయన వెల్లడించినారు. వీటిలో మద్రాసు రాష్ట్రానికి మూడు లైనులు కేటాయించబడినవి. ఈ మూడింటిలో ఒకటైన సేలం-బెంగుళూరు లైను ద్వారా నెవిల్లి లిగ్నైట్ ప్రాజెక్టు అవసరాలు చాలా వరకు తీర్చబడగలవు. రైల్వేశాఖ సమర్పించిన పథకములో రేణిగుంటను తిరుపతితో కలుపు ఒక బ్రాంచ్‌గేజ్ లైను వేయు ఉద్దేశ్యముకూడా కలదు.

రైల్వేఉపమంత్రిగారు వెల్లడి చేసిన వివరాల ప్రకారము మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో రైల్వేశాఖ తలపెట్టిన అభివృద్ధి కార్యము ఇది మాత్రమే కాక్కటేనని చెప్పవలసి యున్నది.

ఉపమంత్రి ప్రకటనప్రకారము ద్వితీయ ప్రణాళికా కాలములో 70 కోట్ల రూపాయలు రైల్వేలలో విద్యుదీకరణకు కేటాయించబడినవి. ఇందు అధికభాగము పారిశ్రామికముగా అభివృద్ధిచెందిన రాష్ట్రములలోని రైల్వేలలో ఖర్చు చేయబడినది. మన రాష్ట్రమునకు ఇందులో కూడా భాగము లేదని చెప్పక తప్పదు. ఉపమంత్రి ప్రకటించిన విషయాల ప్రకారము భారత రైల్వేలు ద్వితీయ ప్రణాళికలో కొన్ని రవాణాకు సంబంధించిన అంచనాలను పూర్తిచేసినవి. ఇది హర్షించవలసినవిషయము. కాని గుంటూరు శాఖ మరి ప్రాంతాగము రైల్వేశాఖల మధ్య అసమానమైన సమాన్యత, కార్యక్రమ సమన్వయము లేకపోవుట వలన కొన్ని రవాణా మొదలైన విషయాలలో కొన్ని యిబ్బందులు నెలకొనుచున్నటుల రైల్వేశాఖ ఉపమంత్రి ప్రకటనవలన తెలియుచున్నది. పారిశ్రామిక అభివృద్ధి [illegible] రైల్వేలు మరము ఇందు.

ఏటా కోట్ల రూపాయల ఈ పథకములో ప్రయాణీకులకు అవసరమైన సౌకర్యాలనుగురించి యేమాత్రమును పట్టించుకొనుట లేదు. ప్రయాణీకుల ఒత్తిడిని తగ్గించుటకు రైల్వేశాఖ వారు తగిన శ్రద్ధ తీసుకొనుట తక్షణము జరుగవలెను.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును గురించి ప్రత్యేకముగా విచారించినప్పుడు రైల్వేరంగములో తగిన అభివృద్ధి జరుగలేదనియు, రైల్వే శాఖ వారు తగిన శ్రద్ధచూపుట లేదనియు చెప్పక తప్పదు. వైశాల్యము, జనాభా, వ్యవసాయము మొదలగు అనేక విషయాలను దృష్టియందుంచుకొన్నప్పుడు మన రాష్ట్రమునకు ప్రత్యేక రైల్వే మండలము అవసరమను సత్యమును ప్రతివొకరు గమనించగలరు. కాని ఈ సత్యమును మన రాష్ట్రప్రభుత్వము యెంతప్రయత్నించినప్పటికిని రైల్వే శాఖ వారు గుర్తించుటలేదు. గడచిన పది సంవత్సరాలలో మన రాష్ట్రములో కొత్త లైనుల నిర్మాణము జరుగలేదు. అట్టి అవసరము దినదినము పెరుగుచున్నది. విశాఖపట్టణమునుండి భాజీపేటకు ఒక ప్రత్యేకమైన రైల్వే లైను నువేయుట ప్రయాణీకుల దృష్టితోనేగాక ఆప్రాంతమున జరుగనున్న పారిశ్రామిక అభివృద్ధి దృష్ట్యా కూడా మిక్కిలి సమంజసముగా నుండగలదు. రైల్వే శాఖ వారు ఈ విషయాలను గ్రహించి మన రాష్ట్ర అవసరాలను పూర్తిచేయ గలరని ఆశించుచున్నాము.

స్టేటు సెంట్రల్ లైబ్రరీ నిబంధనావళి

హైదరాబాదు, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టంలో పేర్కొన్న ప్రకారం రాష్ట్రప్రభుత్వం స్టేట్ సెంట్రల్ లైబ్రరీ (ఆంధ్రియా లైబ్రరీ)కి నిబంధనలను రూపొందించింది.

లైబ్రరీల డైరెక్టరుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు స్టేట్ లైబ్రరీ సంఘ సభ్యుల ఎన్నిక జరిపే విషయం రాష్ట్ర ఆసెంబ్లీకి నివేదిస్తారు. విశ్వ విద్యాలయాల సిండికేట్లు యీ కమిటీకి తమ ప్రతినిధులను ఎన్నికచేసి పంపుతాయి. ప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ కమిటీకి ముగ్గురుసభ్యులను సియమిస్తుందిస్థానిక సంస్థలుకూడ తమ ప్రతినిధులను కమిటీకి సూచిస్తాయి

కమిటీ సమావేశాలకు సాధారణముగా రాష్ట్ర విద్యామంత్రి అధ్యక్షత వహిస్తారు. ఆయన సమావేశానికి హాజరుకాని పక్షంలో సమావేశ కార్యక్రమం నిర్వహించడానికి మరో ఎన్నికయిన సభ్యుడు అధ్యక్షులుగా వ్యవహరిస్తాడు సమావేశానికి కోరం 5 గురు సభ్యులని నిర్ణయించబడింది.

సర్వోదయపురం హాల్టు

సర్వోదయపురం, ఏప్రిల్ 10

18వ అఖిలభారత సర్వోదయ సమ్మేళనం ఖాదీ గ్రామ పరిశ్రమల ప్రదర్శనముకు వచ్చు ప్రతినిధుల సౌకర్యార్థం రైల్వే అధికారులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. సమ్మేళనం జరిగే ప్రాంతానికి సమీపంలో సర్వోదయపురధ హాల్ అనే పేరుతో ప్రత్యేకహాల్టును యేర్పాటుచేయబడింది

ఈ హాల్టు దక్షిణ రైల్వేలోని విజయవాడ వాల్తేరు రైల్వే మార్గంలోని ఒంగుటూరు బాదంపూడి రైల్వే స్టేషన్‌ల మధ్య నెలకొల్పబడినది.

అన్నివైపుల నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ మెయిల్ రైళ్ళు యీనెల 13 నుంచి యీ హాల్టు స్టేషన్‌లో ఆగుతాయి సర్వోదయపురం వచ్చేప్రయాణీకులు సర్వోదయపురం హాల్టులోనే దిగవలసి సర్వోదయ సమ్మేళన ఆహ్వాన సంఘ కార్యదర్శి తెలియచేస్తున్నారు

మంచిర్యాలలో ఆస్పత్రి ప్రశ్న

హైదరాబాదు, ఏప్రిల్ 10

ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీ ఏప్రిల్ 1 నుండి ఆస్పత్రి ప్రశ్న విధించడానికి నిర్ణయించింది.

4 మాసముల నుండి వేతనములు లేని ఉపాధ్యాయులు

మద్దిపాడు పంచాయతీ సమితి ఉపాధ్యాయుల దుస్థితి

ఒంగోలు, ఏప్రిల్ 10

ఒంగోలు తాలూకా మద్దిపాడు పంచాయతీ సమితి ఆధ్వర్యమున నున్న ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు గత నాలుగు మాసముల నుండి వేతనములు ఇవ్వనట్లుగా యిక్కడకు అందిన సమాచారమును బట్టి తెలుస్తోంది

ఒంగోలు తాలూకాలో పోలియో వ్యాధి

గుంటూరు జిల్లాలో కొన్నిచోట్ల వ్యాపించియున్న పోలియో వ్యాధి ఒంగోలు తాలూకాలో కూడా కొన్నిచోట్ల కనబడింది.

ఈ వ్యాధికి యిప్పటికి ఒక పసిపాప మృతి చెందినట్లు, మరో పది మందికి యీ వ్యాధి సంక్రమించినట్లు వార్త లందినవి. (మా. వి)

కరీంనగర్‌లో ప్రపంచ ఆరోగ్య దినం

కరీంనగర్, ఏప్రిల్ 10

ఏప్రిల్ 7న కరీంనగర్‌లో ప్రపంచ ఆరోగ్య దినసము జరుపబడింది. ఈ సందర్భమున ఒక మైలు పొడవు ఊరేగింపుగూడ తీయబడింది

తరువాత తిర్ అందాజ్ టాకీస్‌లో జరిగిన బహిరంగ సభకు కలెక్టరు శ్రీ ఎమ్. ఎమ్. బేగ్ అధ్యక్షత వహించారు. డా॥ అహమద్ హుసేన్ (డి. ఎమ్.ఓ.) దుస్సంఘటనలు, వాటి నివారణ అను అంశముపై ప్రసంగించారు. పోలీసు సూపరింటెండెంట్ జిల్లా, ప్రచార అధికారికూడ యీ సమావేశములో ప్రసంగించారు.

ఈ సందర్భమున ఆటల పోటీలు, పిల్లల ప్రదర్శన యేర్పాటు చేయబడినవి. ఆటల పోటీలందు నెగ్గినవారికి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి ఉమాదత్తున్నిసాలేగం బహుమతులను పంచారు.

కేంద్రోద్యోగుల పిల్లలకు విద్యాసౌకర్యాలు

తృతీయప్రణాళికలో రు. 20 లక్షలు ప్రత్యేకించినట్లు

డా॥ శ్రీ మాలి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

వివిధ రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వోద్యోగుల పిల్లలకు పెక్కు పాఠశాలలను స్థాపించు పథకము తృతీయ ప్రణాళికలో చేర్చబడిందని నేడులోక్ సభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి డా॥ కె ఎల్. శ్రీమాలి తెలిపారు.

పథక వివరాలు సిద్ధము చేయబడుచున్నవని, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి 1962 జూలైనుండి పాఠశాలల నారంభించుటకు తానాశిస్తున్నానని ఆయన చెప్పారు ఇందుకై తృతీయ ప్రణాళికలో రు. 20 లక్షలు ప్రత్యేకింపబడినవి. అధిక నిధులవసరమైనచో వాటికై తప్పక యత్నిస్తామని శ్రీ మాలి అన్నారు.

రెండవ వేతన నిర్ణాయక సంఘం సూచించిన యీపథకము కేంద్రప్రభుత్వోద్యోగులు ట్రాన్స్‌ఫర్ చేయబడినపుడు వారి పిల్లలకు సౌకర్యాలు కలిగించుటకు, అట్టి పిల్లలకు తక్కువ ఫీజులకే వసతులు కల్పించుటకు ఉద్దేశింపబడిందని డా॥ శ్రీ మాలి వెల్లడించారు.

బస్తీలలో సభ్యులను చేర్చుటకు ముదిరాజు సంఘ నిర్ణయం

సంస్థలో సభ్యులను చేర్పించే కార్యక్రమాన్ని ముందు సికింద్రాబాదుకు చెందిన అన్ని బస్తీలలో ఈనెల 16వ ప్రారంభించుటకు ముదిరాజ్ సంఘ సభ్యులు నిన్న సమావేశమై నిర్ణయం తీసుకొన్నారు. సమావేశానికి పసుల నాగాయణ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రాంతాలందు సభ్యత్వం చేర్పించుటలో కృషిచేయవలసి వని ముదిరాజ్ సంఘ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తూ సమావేశంలో సభ్యులు మరో తీర్మానం చేశారు. — —

చెరుకుపల్లి పంచాయతీ పన్నుల వసూళ్లు

చెరుకుపల్లి, ఏప్రిల్ 10

చెరుకుపల్లి పంచాయతీ ప్రాంతములో పన్నులు మార్చి 31వ తేదీకి నూటికిమూరుపాళ్ళు వసూలు చేయుట జరిగినది. ఈ పంచాయతీ చరిత్రలో యింతవసూలు చేయుట యిదే ప్రథమం. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అధికారి శ్రీ బి. యస్ ఆర్. ఆంజనేయ గుప్త గత రెండు మాసముల నుండి సిబ్బందితో కలసి తీవ్రకృషి సల్పుట వలన యీ వసూలు సాధ్యమైంది. ఈ కృషికి ఉద్యోగులు ప్రజలు బాగా తోడ్పడి యున్నారు.

జడ్చర్ల సమితిలో భారీఎత్తున బహుమతి బాండ్ల అమ్మకం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10

జడ్చర్ల పంచాయతీ సర్పల్ప మొత్తముల పొదుపు ఉద్యమ సందర్భంలో యీ బ్లాక్‌కు పెట్టుకొన్న లక్ష్యం రూ. 15 వేలు అయితే యిక్కడ సేకరించిన మొత్తం రూ. 19,175 లని దారిద్ర్యస్థితి యీ పంచాయతీ తన లక్ష్యాన్ని మించి ధనాన్ని సేకరించ కలిగిందని వెల్లడైనది గత నెల 20 నుంచి ఆ నెల ఆఖరువరకు, 4560 రూపాయలు విలువ కలిగిన బహుమతి బాండ్లను విక్రయించటం జరిగింది. మార్చి నెల మొదటి 15 రోజులలో 1,990 రూపాయలు విలువ కలిగిన బహుమతి బాండ్ల అమ్మకం జరిగింది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల అమ్మకం వల్ల రూ. 13,'65 లు వచ్చినవి. నేషనల్ సేవింగ్స్ పథకం క్రింద సర్టిఫికెట్లు అమ్మడంలో జిల్లాలోని బ్లాకులన్నిటిలోకి యీ బ్లాకు చేసిన కృషి అమోఘమైనది.

వ్యవసాయ, విస్తరణాధికారి సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసరు. విద్యా విస్తరణాధికారి గ్రామ సేవక్ బ్లాకులోని కొన్ని నిర్జీత గ్రామాలలో పర్యటించి బహుమతి బాండ్లను గ్రామీణులకు విక్రయించారు.

— —

మైసూరునుంచి అమెరికా చేరుకున్న ఏనుగు అంబిక

అమెరికన్ బాలలకు భారతీయ బాలల బహుమానం

నార్‌ఫోక్ (వర్జీనియా) ఏప్రిల్ 10

భారతీయ బాలలు అమెరికా బాలలకు బహుమానముగా పంపిన 800 పౌనులు "సుహృద్భావ రాయబారి"కి స్వాగతమిచ్చేటందుకు ఈ దక్షిణాది రేవు పట్టణ వాసులు సకలసన్నాహాలు చేస్తున్నారు.

18 ఏళ్లవనుగు అంబిక వచ్చేవారం ఇస్తమియన్ లైన్ వారిపామ్‌గ్రి నౌక ఎస్. ఎస్. స్టీర్ ఆర్కిటెక్టులో ఆనగరం చేరబోతున్నది. అది ప్రస్తుతము గర్భిణితో ఉంది. భారతీయ బాలల తరపున ఫిలడెల్ఫియాలోని "షేర్ యువర్ లర్నుడే ఫౌండేషన్" చైర్మన్ మిసెస్ హెల్లరుకు మైసూరు మహారాజా ఆ ఏనుగును బహూకరించారు. భారతీయ, అమెరికన్ బాలల మధ్య బహుమాన కార్యక్రమాన్ని శ్రీలు దొల్తు మిసెస్ హెల్లర్ ప్రారంభించింది.

ఆ ఏనుగును దాని సొంత మావటి వాడితోసహా ఫిబ్రవరి మాసాంతంలో కలకత్తాలో ఓడ ఎక్కించారు. ప్రయాణ ఖర్చులు క్రింద ఏమీ పుచ్చుకోకుండా ఇస్తుమియన్ నౌకాసంస్థ ఉచితంగా అంబికనూ, మావటివాడిని అమెరికాకు చేరవేస్తున్నది. వార్‌ఫోక్ నుంచి వాషింగ్టన్ నగరానికి అక్కడి నుంచి అల్లెన్ టౌన్, ఫిలడెల్ఫియా (పెన్సిల్వేనియా), రాక్ ఐలెండ్ (ఇల్లినాయ్) లకు ఉచితంగా డబ్ల్యు. పాన్. టి. ఎస్; పైవే ట్రకింగు కంపెనీ చేరవేస్తున్నది

ఈ నగరాలలోని బాలలందరూ అంబికను చూసిన మీదట వాషింగ్టన్‌లోని నేషనల్ జంతు ప్రదర్శనశాలలో ఉండిపోతుంది. 1950 లో శ్రీమతి పండిట్ అమెరికాలో భారత రాయబారిగా ఉండగా అమెరికన్ బాలలకు బహూకరించిన మరోఏనుగు శాంతికి ప్రక్కగా అంబికకుకూడా బస యేర్పాటు చేశారు.

అనేక సంవత్సరాల క్రిందట కూర్గు అడవుల్లో అంబికను పట్టుకుని, పరిగెత్తడము వగైరా విధులు నిర్వర్తించేటందుకు తగిన శిక్షణ ఇచ్చారు.

తన మావటి వాడితోసహా అంబిక ఆ నగరాలు సందర్శించినప్పుడు బాలు ఒకేసారి అరేడుగురు దానిపై నెక్కి ఏనుగుపై స్వారీచేసే నూతన అనుభూతి పొందుతారు — —

రవాణా మంత్రి రాజీనామా వ్యవహారం

న్యాయ మంత్రిత్వ శాఖలో కోరబడినట్లు వర్తమానం

హైదరాబాదు, ఏప్రిల్ 10

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పు, తత్ఫలితంగా రవాణా మంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభి రామారావు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు అందజేసిన రాజీనామా విషయమై కేంద్ర న్యాయశాఖా మంత్రి నలహా కోరబడినదని నేడిచట విశ్వసనీయంగా తెలిసింది

ఈ సమస్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వము ప్రధాని శ్రీ నెహ్రూ సలహాను కోరగా ఆయన కేంద్ర న్యాయ మంత్రి అభిప్రాయాలను కోరారట

ఇది యిలా వుండగా హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అపీల్ చేసింది అయితే సుప్రీంకోర్టుకు అపీల్ చేసిన తర్వాత అచట యే నిర్ణయము మూ జరుగకముందు రాజీనామాను అంగీకరించవచ్చో లేదో అనునది ప్రస్తుతము ఒక సమస్యగా తయారైంది

అంతర్ రాష్ట్రీయ దోపిడి దొంగల ముఠా

పాలిబండా రెండవ అదనపు మెట్రోపాలిటన్ కేసు విచారణ

హైదరాబాదు, ఏప్రిల్ 10

రామదాసు మరో నొమ్మిది మంది మీద పెట్టబడ్డ దోపిడి కేసు సందర్భంలో పాలిబండ రెండవ అదనపు జడ్జి శ్రీ బి శ్రీనివాసరావు 280 ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించటం పూర్తి చేశారు.

అంతర్రాష్ట్రీయ దోపిడి దొంగలను యీ కేసు నిందితుల జాబితాలో చేర్చబడ్డ నేరస్తులలో హన్సాబాయ్ అనే స్త్రీ కూడా వున్నది. ఈ దొంగల గుంపు గుల్బర్గా, ఉస్మానాబాద్, మహబూబ్ నగర్, వరంగల్, నల్లగొండ, హైద్రాబాదులలో దోపిడీలు చేశారు. వీరు డబ్బు, నగలు మొదలైనవి దోచుకున్నారు. ప్రాసిక్యూషన్‌లో యీ కేసును ఋజువు చేయడానికి 4 వందలమంది సాక్షులుగా పేర్కొనటం జరిగింది నేరస్తులు పోలీసులుగాను, ఎక్సైజ్ యిన్స్పెక్టర్లవేషాలతోను గ్రామాలకు వెళ్ళి అక్కడ యిండ్లలో వారు "సోదా" చేస్తామనేమిషతో దోపిడీలు సాగించేవారు. ఈ గుంపులో వున్న ఆదమనిషి హన్సాబాయ్ గ్రామ ప్రజలను మరో వైపుకు ఆకర్షించడానికి గీతోపన్యాసాలు చేస్తుండేవని ప్రాసిక్యూషన్ కథనం. — —

వియత్నాంలో కమ్యూనిస్టు విప్లవకారుల విజృంభణ

రైలు పట్టాను వదులు చేయుటవల్ల ఒక బోగీ నదిలో పడి పెక్కురుచనిపోయిన వైనం

సైగాన్, ఏప్రిల్ 10

కమ్యూనిస్టు విప్లవకారుల వల్ల కలిగిందని భావించబడుచున్న రైల్వే దుస్సంఘటనలో పెక్కుమంది చనిపోయి వుంటారని రైల్వే అధికారులు భయాందోళన చెందుచున్నారు. హోట్రాంగ్, సెంట్రల్ వియత్నాం నుండి ఉత్తరానికి ప్రయాణించుచున్న ఒక రైలు బోగీ విప్లవకారులు ఒక పట్టాను వదులుచేయుటవల్ల నదిలోపడిపోయింది. నిన్నటి అధ్యక్ష ఎన్నికలను భంగం కలిగించుటకు కమ్యూనిస్టులు ప్రారంభించిన ఉద్యమములో యిది ఒక భాగమట. — —

కల్నల్ భట్టాచార్‌జీ క్షేమంగానే ఉన్నాడు

లోకసభలో దేశీయాంగ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11)

గత వారము పాకిస్తాన్ సైనికులచే ఎత్తుకొని పోబడిన కల్నల్ భట్టాచార్‌జీకి ఒకే ఒక స్వల్ప గాయంతగిలిందని, అతడు క్షేమంగా తిరుగులాడుచున్నాడని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించిందని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో వెల్లడించారు ఈ విషయంలో సభకు అన్ని విషయాలు తెలియజేస్తామని గత వారం ప్రభుత్వమిచ్చిన హామీని పురస్కరించుకొని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి క్లుప్తంగా తెలియజేశారు. భారత దేశము పక్షాన ఎవరూ శ్రీ భట్టాచార్‌జీతో కలిసి మాట్లాడుటకు వీలులేక పోయిందని, ఆయన పట్ల పాకిస్తాన్ ప్రభుత్వం మంచిగానే ప్రవర్తిస్తున్నట్లు ప్రకటించబడిందని కూడ శాస్త్రిగారు చెప్పారు. శ్రీ భట్టాచార్‌జీ విషయంలో భారత ప్రభుత్వం చేయవలసిందంతా చేస్తుందని, అంతవరకు సభ్యులు ఓపిక పట్టాలని ఆయన కోరారు. — —

తెలంగాణ గ్రామాధికార్ల కార్యవర్గ సమావేశము

హైద్రాబాద్, ఏప్రిల్ 10

ఈ నెల 8, 9 వ తేదీలలో తెలంగాణ గ్రామాధికారి సంఘము కార్యవర్గ సమావేశము శ్రీ యుత హెచ్. రామకృష్ణారావుగారి అధ్యక్షతన గ్రామాధికారి కేంద్ర కార్యాలయము హైద్రాబాద్‌లో సమావేశమయ్యి సుప్రీంకోర్టు తీర్పుమూలన తెలంగాణ పటేళ్లు, పట్వారీ, మక్కూరి, నీరుడీ, బలోతదారుల భవితవ్యము యొక్క పరిణామము విషయము దానికి తెలంగాణ గ్రామాధికారి సంఘము అవలంబించవలసిన విధానములను విపులముగా చర్చించి ఇరాకు ముందు తెలంగాణ గ్రామాధికార్ల అత్యవసరమైన సభ మార్చి 1961 11, 12 తేదీలలో జరిగేటట్లు చేసి తీర్మానములను ప్రభుత్వమువారికి అందజేయ నుండెను. దాని యిచ్చవలసి ప్రభుత్వమువారి ముఖ్య సలహాదారులు మరి ప్రభుత్వము యొక్క దృష్టికి తీసుకుంటారు. ఈ నేపథ్యంలో మహాసంతనువారు గ్రామ సమాధాన ముగా కమిటీ వేసికొంటారట. తదుపరి ప్రధాన కార్యదర్శి శ్రీ యుత లక్ష్మీకాంతారావుగారికి ముందు చేయవలసిన కార్యక్రమమున్నత కార్యవర్గ సమావేశము నేడు సాయంత్రి కాలము జరుగనున్నది

మే రెండవవారంలో టాగూర్ శతాబ్ద్యుత్సవాలు

హైద్రాబాదులో ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు ఏప్రిల్ 10

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ టాగూర్ శతాబ్ద్యుత్సవాలను ప్రారంభించటములోపాటు యిక్కడ రవీంద్ర భారతినిఆవిష్కరిస్తారు. మొదటి రోజు కార్యక్రమానికి కేంద్ర మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్, రెండవ రోజు కార్యక్రమానికి కేంద్ర మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అతిథులకు స్వాగతం చెబుతారు ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ యీసా దర్భములో టాగూర్ రచనలలో కొన్నిముఖ్యమైనతెలుగు అనువాదాలనువిడుదలచేయనిశ్చయించింది. ఆలిండియా రేడియో హైద్రాబాదు కేంద్రము ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని వచ్చేనెల 8 న ప్రసారం చేయ సంకల్పించినట్లు తెలుస్తున్నది.

రవీంద్ర భారతి పేరుతో 25 లక్షల ఖర్చుతో జాతీయ ఆట బయలు రంగస్థలము హైద్రాబాదు నగర మధ్యలో (నడిబొడ్డున) తయారౌతున్నది.

దీనిని టాగూర్ శత జయంత్యుత్సవాల సందర్భములో ఆవిష్కరించటం జరుగుతుంది. ఈలాటి సంస్థలు రాష్ట్రమంతటా ప్రారంభించి వీనిద్వారా కళలు సంస్కృతి వ్యాపితం చేయడానికి సంకల్పించ బడింది.

దేశంలోని మిగతా ప్రాంతాలతో పాటు మే నెల 8 వ వారంలో రాష్ట్రస్థాయిని శతాబ్ద్యుత్సవాలు రాష్ట్ర రాజధాని నగరంలో ప్రారంభ మవుతాయి. ఈ రాష్ట్రంలోని 20 జిల్లాలందుగల విద్యాసంస్థలన్నీ వేసవి సెలవుల నిమిత్తం మే నెలలో మూసివేయటం జరుగుతుందనే వుద్దేశ్యముతో యీ కార్యక్రమం మే నెల దవవారంలో యేర్పాటు చేయబడింది.

రాష్ట్ర స్థాయిలో నియమించబడిన శతాబ్ద్యుత్సవ సంఘం రూపొందించిన కార్యక్రమం దృష్ట్యా ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ హైద్రాబాదులో జాతీయ పండుగకు ప్రారంభోత్సవం చేస్తారని ఆ సమయంలోనే "రవీంద్ర భారతి"ని ఆవిష్కరిస్తారని తెలుస్తున్నది

ఉత్సవ సంఘం రెండురోజులపాటు సాగే థియేటర్ల పండుగసందర్భంలో అవసరమయిన యేర్పాట్లను చేయటంలో నిమగ్నమైవున్నదని, పాట, నృత్యములు ప్రదర్శింప బడతాయని తెలుస్తున్నది.

జిల్లాలలో టాగూర్ శతజయంత్యుత్సవాలు జరుగుటకు వీలయిన వాతావరణాన్ని కల్పించుటకు, ఉత్సవ యేర్పాట్లు సమన్వయంచేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి జిల్లాలలో ఈమధ్య పర్యటన జరిపారు. ఉత్సవాల పట్ల ప్రజలలో అభిరుచికలిగించి వారిద్వారా వారి సహకారం లభ్యమయ్యేటట్లు చూడవలసినపని ఆయనకు ఒప్పగించబడింది.

జిల్లాకలెక్టర్లధ్యక్షతనసంయుక్త బడ్జ ఉత్సవ సంఘాలు జిల్లాలస్థాయిలో కార్యక్రమాలను రూపొందించటంలో వాటియందు సభ్యులుగా వున్న అధికారులు, అనధికారులు కృషిచేశారు

టాగూర్ రచనలలో కొన్నిముఖ్యమైన తెలుగు అనువాదాలనుఉత్సవాల సందర్భములో విడుదలచేయడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ నిశ్చయించింది. ఆలిండియా రేడియో హైద్రాబాదు కేంద్రం కూడ మే నెల తేదీన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది. దాంలో టాగూర్ సంగీతాన్ని పాడే ప్రముఖులలో కొందరు పాల్గొంటారని తెలుస్తున్నది ఉత్సవాల సందర్భములో టాగూర్ పాటకాలను ప్రదర్శించడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ నిర్ణయించింది. ఆలిండియా రేడియో హైద్రాబాదు కేంద్రం కూడ మే నెల తేదీన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రస

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం, ఏప్రిల్ 12

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వి. బి నీలారాయ్: వీణ, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ భృందావన్ సారంగ్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రే), 1-00 మహిళా సమాజం, 1-30 లయ విన్యాసం, 1-50 తె-వా, 2-00 వసుమతీ దంతాలే. భజన్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్, 7-30 రేడియో వార్తా వాహిని, 7-40 విరామ సంగీతం, 7-45 ఆటల సమీక్ష (ఉర్దూ), 8-00 నాటిక (మదరాసు నుండి రిలే), 8-30 బళ్ళారి టి. రాఘవ: ప్రసంగము హరిశ్చంద్రనాధ్ ఛట్టోపాధ్యాయ, 8-40 విరామ సంగీతము, 8-45 వసుమతీ దంతాలే: ఖయాల్ బహార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ పథకం: ప్రసంగము (ఢిల్లీనుండి రిలే), 9-50 యుగళగాన్, 10-00 వసుమతీ దంతాలే: ఖయాల్ మరువిహాగ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

60.56 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వి. బి నీలారాయ్: వీణ, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని (హైదరాబాద్ మండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాదునుండి రిలే), 1-30 వి. పాండ్. కనకదుర్గ: వీణ, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 "రేడియో వార్తావాహిని" (హైదరాబాదునుండి రిలే), 7-40 లలిత సంగీతం: మాధవపెద్దిరామస్వామి, 8-00 నాటిక (మదరాసు నుండి రిలే), 8-30 ఆకాశవాణివాద్య బృందము, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు. 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: మాధవపెద్ది రామస్వామి, 9-30 జాతీయ కార్యక్రమం ప్రసంగము (ఢిల్లీనుండి రిలే), 9-50 వి. పాండ్. కనకదుర్గ: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

లేఖావళి

"నాచారం" దేవాలయమువద్ద పరిస్థితులు

ఆర్యా!

నాచారంనరసింహస్వామి దేవాలయమువద్ద ఒక కిరాణ దుకాణము గలదు. కాని ఆ దుకాణము పేరు మాత్రమునకే. అందులో కావలసిన వస్తువులు దొరకవు. ఏలయన ఆ దుకాణము ఒక గుడిసె. అందువలన యాత్రికులకు వంట సామగ్రి సమయమునకు దొరకనందున చాలా కష్టములు గలుగుచున్నవి. వర్షకాలము నందు అచటికి పోయిన యాత్రికులు సమయమునకు సామాను దొరకనందున, చిన్న పిల్లలతోనవో ఉపవాసముండవలసి వస్తది. ఏలయన నాచారపు ఊరు దేవాలయమునకు చాలా దూరమునగలదు మరియు రెండేటి మధ్యనక పెద్దవాగులదు వర్షకాలము నందు ఆ వాగు పూర్తిగా నిండిపారును. అప్పుడు వాగు తగ్గేవరకు అచటి వారుఇటు, ఇచటివారు ఆటుపోలేరు.

కనుక దేవాలయ కమిటీ శ్రద్ధ వహించి అచట ఉన్న గుడిసె దుకాణమును మంచి ఇంటిలో మార్చి అందులో అన్ని వస్తువులు దొరకు ఏర్పాట్లు చేయించి దూరమునుంచి వచ్చు యాత్రికుల కష్టములను దూరము చేయగలరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
దబీర్‌పురా అర్జీబాల వెంకటేశం.
హైద్రాబాద్

మద్యనిషేధమే మౌలికమగు అభివృద్ధి కార్యక్రమము

ఆర్యా!

తెలంగాణములో మద్యనిషేధము ప్రవేశపెట్టుటవల్ల ఆదాయము తగ్గి, అభివృద్ధి కార్యక్రమాలలో అవరోధము కలుగునను భావము తెలంగాణ ప్రాంతీయ శాసన సభ్యులలో కొందరు కనవరిచిరి. మద్యనిషేధ కార్యక్రమాన్ని ఉదారంగా అమలు పరచితే, స్వరాజ్యోద్యమాన్ని వదులు కోగలనని బ్రిటిషు వారితో మహాత్ముడన్న మాటలు మరచినట్టున్నది. త్రాగుబోతుల మధ్యన ఉండుటకంటె, విద్యావిహీనంగా భారతదేశము ఉండుట మేలని కూడ బాపూ తెలియజేసిరి. మద్యనిషేధము ధార్మిక, నైతిక దృష్టులతో కూడుకొన్న సమస్యయే కాదు, భారతీయుల భౌతిక, మానసిక వికాసానికి అత్యంత ప్రాధాన్యముగల విషయము. ప్రజల మానసిక, శారీరక అభ్యున్నతికి దీనితో సరితూగగల మౌలిక కార్యక్రమము లేదనే ఇప్పటికి మనమందరము నమ్ముచున్నాము. హఠాత్తైన తెలంగాణ ప్రాంతీయ సంఘ సభ్యులు దాదాపు ఇదే తమ అభిమతమని వెల్లడించుట ఆహ్వానించతగినది. తెలంగాణములో మద్యనిషేధము కావలెనని ఇప్పటికి ముప్పైది సంవత్సరములనుంచి ప్రజాభిప్రాయము వెల్లడించబడుచున్నది. పోలీసు చర్యకు పూర్వము తెలంగాణ అబ్కారి ఆదాయము కోటిన్నరవరకుండెను ప్రజాపతినిధులే ఆదాయాన్ని పెంచి (8) కోట్లవరకు తేవడము విచారకరము. త్రాగించితే యెంత డబ్బు అయిన రావచ్చును. జూదము, త్రాగుడు, వ్యభిచారమువల్ల డబ్బు రాదని యెవరు అనగలరు? అయినప్పటికి బ్లాకు పంచాయతీ సమితుల ద్వారా తెలంగాణములో మద్య నిరోధ కార్యక్రమాన్ని తక్షణమే అమలుకు తేవచ్చును. హాటి, ఈత చెట్లను గ్రామపరముచే, పంచాయతీ సమితులను అచ్చటి ఆదాయాన్ని పూడ్చుకొనుటకు ఆలోచించమనిచెప్పవచ్చును. సాంస్కృతిక కార్యక్రమములు, సాంఘిక విద్య క్రింద గల డబ్బును యీ ఆదాయము క్రింద ముడిపెట్టవచ్చును. కేంద్ర ప్రభుత్వము తప్పక ఆర్థిక సహాయము చేస్తుంది మద్యనిషేధము ప్రవేశపెట్టుటలో జాప్యము చేయడమన్న, యెన్నికల వల్ల కోట్ల రూపాయల ఖర్చు, లాభ మేమిటి? అన్నట్లు అవుతుంది తెలంగాణము నలువైపుల మద్యనిషేధము గలదు వ్యభిచారమును నిషేధించే చట్టము తెలంగాణలో అమలుకు తేండింది అయినప్పుడు మద్యనిషేధములో జాప్యము చేయడము అర్థము లేని వ్యవహారము. ఆంధ్ర, తెలంగాణ ఏకత్వానికి ఇది అవసరము కాబట్టి మద్యనిషేధమును ప్రవేశపెట్టడమే ఉచితము.

ఇట్లు
ఉ. కేశవరావు

— ...

ఓటు విలువ

ఆర్యా!

మన బీదప్రజలు ఓటు విలువ తెలియక దానిని దుర్వినియోగము చేసుకుంటున్నారు. ఓటుఅంటే మనసర్వాధికారములు నాయకులకు అప్పగించుటకనుక మనము ఎట్టి నాయకుని ఎన్నుకోవాలో నిర్ణయించుకునే యోచన మనకు కలుగాలి

మనము అతడు భూస్వామి లేక ధనవంతుడు పెత్తనుదారు అని భయపడి ఓటువేస్తాము. కొంతమందినాయకులు డబ్బుయిచ్చి కొనేవారు, మరికొందరు అన్నము పెట్టి మీ యిమాన పూర్వకముగా ఓటు మాకువెయ్యాలె అని వాగ్దానము చేయించుకునేవారూ వున్నారు.

యిపుడు జరిగే ఎన్నికలకైమనకు యేవ్యక్తి సంపూర్ణ విశ్వాసముతో పనిచేస్తారు. బీదవారికష్టనిష్ఠూరములు నెరిగి మంచి స్వభావము కలవారిని మనము పైకి తేవాలి అపుడు మన యిబ్బందులు తొలగును.

యిపుడువున్న నాయకులు ఓటు వేయించుకునేరోజు యేన్నో వాగ్దానాలుచేసి మనల మోసము చేసి ఓటు వేయించుకొని తర్వాత మనకష్టములు అతనికి తెల్పుదామన్నా మనకు కనిపించకుండాయున్నారు. ఎన్నికలపుడు మనవద్దకువచ్చి ప్రచారముచేసి వాగ్దానాలుచేసిన విషయములు వారు నేగగానే మరచిపోయారు. పైపెచ్చు మనలను అణచ చూస్తారు మనము పైకివస్తే వారినియెదిరించుతామేమో అని వారు యీవిధముగా చేస్తారు.

ఇప్పటికైనను తెలివి తెచ్చుకొని ఓటు విలువ తెలుసుకొని బీదవారి అనుభవములకలవారికి మనసర్వహక్కు వప్పచెప్పే ప్రయత్నము చేయాలని ఓటుకలవానిని నేను కోరుచున్నాను.

ఇట్లు.
ఎస్. నర్సింలు
ఇబ్రాహింపట్నం

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం.4890.

హైద్రాబాద్, ఏప్రిల్ 10

బంగారం	141-00
ఆర్నోక్ చీపులు	141-25
సవరన్	95-00
వెండి 100 తు.	282-00
చిల్లర	2-37

పన్నువసూలు చేయునపుడు ప్రజలను భయపెట్టరాదు

వాంతో మర్యాదగా ప్రవర్తించాలని ఎక్సైజు ఉద్యోగులకు శ్రీ గోపాల్ రెడ్డి హితవు

అలహాబాద్, ఏప్రిల్ 10

కేంద్ర ఎక్సైజు శాఖోద్యోగులు ప్రజలనుండి పన్నులు వసూలు చేయునపుడు వారిని భయపెట్టకుండా మర్యాదతో ప్రవర్తించాలని కేంద్ర మంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి నిన్న ఇచట కేంద్ర ఎక్సైజుశాఖోద్యోగుల సంఘ ప్రథమ సమావేశము నారంభిస్తూ హితవు చెప్పారు.

దేశము పునర్నిర్మాణ ఉద్యమ భారాన్ని వహించినది ఇది ఏదో గారడీవల్ల చేయ సాధ్యము కానిది ప్రతియొకరు యీ పవిత్ర కార్యక్రమములో తమకు చేతనైనంతవరకు పాటుపడాలి అని శ్రీ గోపాల్ రెడ్డి కోరారు

"తృతీయ ప్రణాళికాంతం వరకు ఎక్సైజు కస్టమ్స్ శాఖల నుండి ప్రభుత్వం రు. 800 కోట్ల ఆదాయం రావాలని ఆశించుచున్నది ప్రస్తుత ఆదాయము రు. 400 కోట్లు మాత్రమే కనుక సిబ్బందికి చెందిన ప్రతి యొకరు మిక్కిలి కృషిచేయుట అవసరము" అని ఆయన చెప్పారు.

సిబ్బంది కోరికలను ప్రస్తావించి ఆ విషయంలో ప్రభుత్వ మింతవరకే చాంచా కమిటీని నియమించిందన్నారు. సిబ్బంది రెడ్డిగారికి సమర్పించిన నివేదికను చాంచా కమిటీకి సమర్పించుటకు సూచించారు.

అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

అహ్మదాబాదు, ఏప్రిల్ 10

నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో నాలుగేండ్ల పాటు అధికారంలోవుండే 75 మంది ప్రతినిధులనుఎన్నుకొనుటకు నిన్న ఉదయం 8 గంటలకు అహ్మదాబాదులో ఎన్నికల పోలింగ్ జరిగింది. నగరంలో ఓట్లు హక్కు కలిగివున్న వారి సంఖ్య 5 లక్షలని వారు యీ ఎన్నికలలో పోటీచేసే 260 అభ్యర్థులలో 70 మందిని కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నుకోవలసి వుంది.

— ...

కొత్తగూడెంలో బాల పక్షవాతం

కొత్తగూడెం, ఏప్రిల్ 10

ఇచటి కాలరీస్ వైద్యాలయంలో కొన్ని బాలపక్షవాతం కేసులున్నట్లు ప్రకటింపబడింది. సమీప మందలి ఖమ్మం నుండి యీ వ్యాధి కొత్తగూడెమునకు వ్యాపించింది. ఖమ్మంలో కలరా వ్యాధి పొడసూపగా దానిని కొత్తగూడెమునకు వ్యాపించకుండా ప్రజలందరికీ టీకాలు వేసి వైద్యశాఖాధికారులు అరికట్టకలిగారు. ఇపుడు కొత్తగూడెమునకు వ్యాపించిన బాల పక్షవాతమును అతిగా వ్యాప్తి చెందకుండా అరికట్టేందుకై తగు చర్యలు తీసుకోబడుచున్నవట.

ఎ. సి. సి. కార్మికుని అక్రమ తొలగింపు

మంచిర్యాల, ఏప్రిల్ 10

ఆర్. చంద్రయ్య అను పర్మనెంటు కార్మికుని అకారణంగా పనినుండి ఎ. సి. సి మానేజిమెంటు వారు తొలగించారు. దీనికి నిరసనగా ఎ. సి. సి. ఎంప్లాయీస్ యూనియన్ వారు 27-3-61 న బహిరంగ సభ జరిపి, వెంటనే ఆ కార్మికుని పనిలోకి తీసుకోవాలని మానేజిమెంటుకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. పనిలోకి తీసుకొన నిరాకరించిన ఎడల చట్ట సమ్మతమగు ఆందోళన జరుపుటకు కూడా తీర్మానించారు. మానేజిమెంట్ అవలంబించే కార్మిక వ్యతిరేక పాలిసీ యడల నిరసన తెలుపుతూ శ్రీ రఘురాములు శ్రీ అబ్రిహం ఉపన్యసించారు.

(మా. వి)

సిర్పూర్ కాగితాలమిల్లు కంట్రాక్టు పనివారి సమ్మె

సిర్పూర్, ఏప్రిల్ 10

సిర్పూరు కాగితాల మిల్లు వాడుకొనే వాసాలను (బాంబూను) రైల్వే వాగన్లనుంచి దింపుటకు నియమితులైన కంట్రాక్టు పనివారు నిన్నటి నుంచి సరుకును వాగన్లనుంచి దించటము లేదని తెలుస్తున్నది. కాగితము తయారీకి బొంగులు ముఖ్యమైన ముడిపదార్థము కావటముచేత మిల్లు యజమానులు యీ సందర్భములో ప్రత్యామ్నాయ యేర్పాట్లను చేసుకోవలసి వచ్చినది మిల్లువద్ద యేవిధమైన అవాంఛనీయ పరిస్థితులు యేర్పడకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరిస్తున్నది.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ

ఆంధ్రప్రదేశ్‌లోనే నెలకొల్పబడగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావం

హైదరాబాద్, ఏప్రిల్ 10

కేంద్రం తలపెట్టిన భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపబడుతుందని నేడు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావాన్ని ప్రకటించారు

ఈమధ్య వాణిజ్య పరిశ్రమల శాఖను స్వీకరించిన శ్రీ కె.సి రెడ్డితో కలిసి కానిపిషయమై చర్చ చినట్లుఢిల్లీ నుండి రాగానే నిలేఖరులతో మాట్లాడుచు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో కేంద్ర యాజమాన్యమున ఒకఫ్యాక్టరీ గూడ ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబడలేదని, కనుక భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని తప్పక యీ రాష్ట్రానికి కేటాయించాలని తాను కేంద్రమంత్రిని ఒత్తిడిచేసినట్లు వారు చెప్పారు.

కేంద్రము తలపెట్టిన యీ ఫ్యాక్టరీని రెండుగా విభజించి అందొక భాగాన్ని మద్రాసులోను, మరో భాగాన్ని ఆంధ్రప్రదేశ్‌లోను స్థాపించనున్నట్లు పత్రికలలో వెలువడిన వార్తలు శ్రీ బ్రహ్మానందరెడ్డి దృష్టికి తేగా అలా విభజించకుండా పూర్తి ఫ్యాక్టరీని ఆంధ్రలో నెలకొల్పుటకు కేంద్ర మంత్రిని కోరానన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డి.

— ...

యువకుల్లో జాతీయ భావాన్ని పెంపొందించుటకు పథకం

సంమాధ్యక్షులుగా వ్యవహరించడా॥ సంపూర్ణానందు అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

దేశమందలి యువకుల్లో జాతీయ భావాన్ని పెంపొందించుటకు ఒకపథకమును సిద్ధము చేయుటకై వుద్దేశించబడిన సంమాధ్యక్షులుగా వ్యవహరించుటకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ అంగీకరించారు

నేడు లోకసభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి పై విషయాన్ని వెల్లడించారు.

శ్రీ పంగార్కర్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ సంఘము చేయవలసిన పనులను, అందుబడోవు సభ్యులట్టిని సిద్ధము చేయుచున్నట్లు ఆయన తెలిపారు

గూడ్సుబండ్లు ఢీకొనుట వల్ల 7 గురికి గాయాలు

అహమదాబాద్, ఏప్రిల్ 10

గతరాత్రి పశ్చిమ రైల్వేలోని అహమదాబాదు ఆనంద్ సెక్షన్‌లో రెండు గూడ్సురైళ్ళు ఢీకొనడం వల్ల 7 గురు రైల్వే పనివారికి గాయాలు తగిలాయని అధికార రీత్యా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

ఈగూడ్సు రైళ్ళలో ఒకటి ఆనంద్ నుంచి కాన్‌కరియాకు పోతున్నది; మరొకటి ఖిండ్ నుంచి వస్తున్నది. యీ రెండురైళ్ళుకనీజ్ బారాతోడిస్టేషన్ల మధ్య ఢీకొనటంవల్ల యీ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్‌కు ఆటంకంగావున్న ఒక ట్రాక్ యిద్దాళ ఉదయం తొలగించబడింది. మిగిలినది మధ్యాహ్నానికి తీసివేయబడుతుంది

— —

"అద్భుత విద్యా శిక్షణ"

లండన్, ఏప్రిల్ 10

"దుర్గాపూర్‌లోనికొలుములరంగే ఇక్కడి కొలుములు చిన్నవే అయినా ఇక్కడి శిక్షణ అద్భుతముగా ఉన్నది" అన్నారు శ్రీ బి. బి సాహా. దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో అసిస్టెంట్ ఫోర్మన్ శ్రీ సాహా కిందటి నెలలో బ్రిటన్‌కు వచ్చారు. బల్‌స్టన్‌లోని స్టైవర్ట్స్ లాయడ్స్ కంపెనీ కాలూకు ఉక్కు కర్మాగారములో ఇప్పుడు శిక్షణ పొందుతున్నారు శ్రీ సాహా.

— —

వరంగల్ మునిసిపల్ ఎన్నికలు

వరంగల్, ఏప్రిల్ 10

దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత వరంగల్ మునిసిపాలిటీకి ఈనెల 28న ఎన్నికలు జరుగుచున్నవి. ఈ ఎన్నికలలో ఒక జనసంఘ్ తప్ప మిగతా పార్టీయవర్గం పాల్గొనటం లేదు. కాంగ్రెసువాదులు స్వతంత్ర అభ్యర్థులుగా వీరిలో పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టులు 5 స్థానాలకు పోటీచేస్తున్నారు. జనసంఘ్ 12 స్థానాలకు అభ్యర్థులను పోటీకి నిలిపింది ఇద్దరు శాసనసభ్యులు ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

చెరువుల ఆయకట్టుల సమీపాలలో అడవుల అభివృద్ధి

తృతీయ ప్రణాళికలో కేంద్రము పథకమును చేపట్టనున్నట్లు వెల్లడి

కర్నూలు, ఏప్రిల్ 10

రిజర్వు అడవులలోనే కాక గ్రామాలందలి చెరువుల ఆయకట్టుల సమీపములందు అడవులను పెంచుటకు తృతీయ ప్రణాళిక క్రింద కేంద్రప్రభుత్వము ఒక పథకాన్ని చేపట్ట నున్నట్లు నిన్నచట కర్నూలు జిల్లా పరిషత్తు సమావేశములో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ప్రధానాధికారి శ్రీ ఎమ్ పి కరియప్ప వెల్లడించారు. ఇట్టి అడవుల్లో యూక్లిప్టస్, చేకు, తదితర వృక్షాలు పెరయితే శీఘ్రంగా అభివృద్ధి చెందుతాయో అని పెంచబడును.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం దేశములో అటవీ సంపద తగ్గుముఖం పట్టిందని. అవసర వస్తువులకు కట్టెకుబదులుగా ఉక్కు, సిమెంటు, తదితర వస్తువులను ఉపయోగించుకొని అడవులపై భారాన్ని తగ్గించాలని ఆయన సూచించారు.

శనివారం జరిగిన పరిషత్తు సమావేశంలో ప్రధాన మంత్రి సహాయనిధినుండి రు. 5 వేలు లభించినట్టు కలెక్టర్ వెల్లడించారు. ఈ మొత్తాన్ని వెచ్చించి చీరలుకొనుట జరిగిందని, తుంగభద్రా ప్రాజెక్టు క్రింద కర్నూలు జిల్లాలో కరువుకు గురియైన గ్రామాలలో బీదస్త్రీలకు అని యిస్తబడునని కూడ ఆయన చెప్పారు.

— —

తెలుగు, తమిళం మొదలైన 695 నిదేశభాషలు

అధ్యాసానికి అమెరికన్ గ్రాంటులు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 10

అమెరికాలో విరివిగా బోధింపబడని భాషల అధ్యయనంచే గ్రాడ్యుయేటు విద్యార్థులకు అమెరికా ప్రభుత్వం 695 ఆధునికభాషల ఫెలోషిప్పులు బహూకరించటంమూలంగా వారు తెలుగు, అరవంలంటి విదేశ భాషలు నేర్చుకోవటానికి ఎంతో దోహదం చేకూరుతున్నది.

నేషనల్ ఎడ్యుకేషన్ ఆక్టు క్రింద ఈ బహుమానాలను 2041 దరఖాస్తుదారుల్లో 695 మందికి ఇస్తున్నారు. ఎడ్యుకేషనల్ కమిషనర్ స్టెల్లింగ్ ఎమ్. మాట్లిన్ అంతర్జాతీయ అవగాహనకు అతిముఖ్యమని భావించిన అరబిక్, చైనీస్ హిందీ, ఉర్దు, జాపనీస్, పోర్చుగీస్, రష్యన్ భాషలలో మొత్తం 542 బహుమానాలను కేటాయించారు

మిగతా 158 బహుమానాలను ఈ కార్యక్రమానికి ముఖ్యమని భావించిన 87 యితర భాషలకు ఇచ్చారు. ఆఫ్రికన్ ప్రాంతీయ భాషలు మొదలు హిబ్రూవరకూ గల ఆ భాషలలో ఇవికూడా ఉన్నవి హంగేరియన్, జార్జియా, పోలిష్, సర్బియన్, ఉజ్బెక్, ఖల్ఖా- మంగోలియన్, మరాఠీ, సెర్బో- క్రోషియన్, ఐస్‌లాండిక్, వియత్నామీస్, బర్మీస్, తెలుగు, యొరూబా టర్కిష్, తమిళం, స్వాహిలీ, బెంగాలీ, ఆధునిక గ్రీకు, స్వీడిష్, టిబెటన్, చెక్, నార్వీజియన్, తాయ్, విసాయన్, డేనిష్, అల్బేనియన్, ఎస్టోనియన్, బర్మీ భాషలు, పష్టో, క్వాయి, క్యుచువా.

— —

రాజానంద్‌గామ్‌లో 5 వేల ఆదిమ వాసుల ప్రదర్శనలు

రాయిపూర్, ఏప్రిల్ 10

చౌకీ ప్రాంత గ్రామాలకు చెందిన ఆదిమవాసులు దాదాపు 5 వేల మంది రాజానంద్‌గామ్‌లో గత సాయంత్రం ఒక ఊరేగింపుతీసి పౌన్ముఖ్యవీధులగుండా తిరిగారు ప్రదర్శకులు బస్తర్ పోలీసు కాల్పులపై విచారణ జరిపించాలని, శ్రీ ప్రవీణ్ చంద్ర భంజ్ దేవును విముక్తి చేయాలని, పంచాయత్ మరియు నీటిపారుదల పన్నులను తక్షణమే ఉపసంహరించాలని నినాదాలు చేసినట్లు ఇచటికి సమాచారమందినది.

అఖిలభారత ఆదిమవాసుల సేవా మండలి పక్షమున నిర్వహింపబడిన యీప్రదర్శనకు దాని అధ్యక్షులు శ్రీ లాల్ శ్యామ్‌షా నాయకత్వం వహించారు. తర్వాత నాయకులు తమ కోరికలు కలిపి ఒక నివేదికను సబ్ డివిజనల్ అధికారికి సమర్పించారు.

గోనెసంచుల ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదంవల్ల లక్షరూపాయల నష్టం

బ్రోక్, ఏప్రిల్ 10

ఇక్కడకు 15 మైళ్ళ దూరములోనున్న పాలేజ్ నగరములోని గోనె సంచుల ఫ్యాక్టరీలో మొన్నతటస్థించిన అగ్నిప్రమాదమువల్ల వాటిల్లిన నష్టం ఒక లక్ష రూపాయలుంటుందని అంచనా వేసినట్లు యిక్కడకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఫ్యాక్టరీలో ఒక భాగము ప్రమాద కారణాన పూర్తిగా నాశనమైనది. అగ్నిప్రమాదము జరగటానికిగల కారణము తెలియుటము లేదు.

సిరిసిల్లా వీవర్స్ అసోసియేషన్

సిరిసిల్ల, ఏప్రిల్ 10

సిరిసిల్ల తాలూకా మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ (సంఘం) ఏర్పాటు చేసి రజిస్ట్రేషన్ చేయబడినది. ఈ అసోసియేషన్‌లో చేరదలుచు కున్నవారు సభ్యులుగా చేరవచ్చు. చేరదలచుకున్నవారు ఏప్రిల్ 21 లోగా అభ్యర్థన పత్రాలు సమర్పించాలని అసోసియేషన్ కార్యదర్శి ఒక ప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు

టెండర్ నోటీసు

మా సక్కర్‌నగర్ ఫ్యాక్టరీల వున్నట్టి సుమారు 45 గ్యాలనులు పట్టు సెకండ్‌హ్యాండ్ పీపాలు 280 అమ్మకమునకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు యథాతథపు పద్ధతిపైవుండి అట్టి వాటి వెంట కోరబడిన నగదు డిపాజిట్టు రు. 20/- చెల్లించి, టెండర్లు 17-4-1961 సోమవారము సా॥ 3-00 గం॥ లోపు దిగువ వారికి అందునట్లు పంపవలెను. ఏ కారణముచూపక ఏ టెండరైన అంగీకరించుట లేక నిరాకరించుటకు మేము హక్కు కలిగియున్నాము.

ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్-దక్కన్ } సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 197 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరాకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమేనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

విజయవంతమైన 4 వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్ — హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) నేడు 3 ఆటలు: 3.30, 6-30, 9-30.

అజంతా — సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-15, 9-15.

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

ఇప్పుడింకా వీలు



వాయిదాల పద్ధతి కొనుగోలు

● వివిధ రకముల సంకలు

● తేలికవాయిదా మొత్తములు

● షరతులకు మీకు దగ్గరలోనున్న ఉషా డీలరును సంప్రదింపుడు

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

ఉషా

నాణ్యతకు పెట్టింది పేరు

JE-57-1561

ఏజంట్లు:
(1) ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రయివేట్) లిమిటెడ్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.
(2) మెర్స్: నథూలాల్ జి, 67-ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

ఈ సంవత్సరం భారతరాజధానిలో మహా వైభవంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఒక దృశ్యం: ఈ చిత్ర [illegible] లైడ్రిల్ ను చూడవచ్చు.



కాన్పూర్ ఏర్ ఫోర్స్ స్థావరంలో చెక్కీషియన్లు ఒక విమానయంత్రాన్ని ఓవర్ హాల్ చేస్తున్నదృశ్యం

వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్వమార్యజారాయణ

కుత్బుల్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఏప్రిల్ 10
(క్వింటల్ ధరలు)

జానపకాలు	57-00 59-00
గర్కలు	51-00 58-50
పాలకుర్కులు	56-00 58-00
34 నంబర్లు	64-00 66-00
బంగారుతీగెలు	67-00 71-00
గుళ్ళలు	59 00 60-00
గొప్పెయియ్యం	49-00 51-00
కుమ్మరియ్యం	58-00 60-00
దొడ్డియియ్యం	52-00 54-50
పెండలు కొ.	57-00 59-00
పాలబర్లు	68-00 71-00
కొత్తపాలబర్లు	62 00 66-00
మూకలు	80-00 40-00
వరంగల్ పాం. పా.	74.50 75.00
బస్సి గోధుమలు	52-00 55-00
కర్నూలు గోధుమలు	58-00 61-00
కుమ్మలు	50-00 58-00
కందులు పెద్దవి	41-00 42-50
కందులు చిన్నవి	88.00 89 00
బియ్యములు	51-00 55-00
కెవగలు	41-00 48-00
తెల్లం కొ.	24-00 35-00
పెసర్లు కొ.	54-00 56-50
తొగరులు	85.50 88-50
వ [illegible]	82 00 84-00
మిరపకాయలు	110-00 160-00
పసుపు	85-00 94-00
తల్లిగడ్డ కొ.	10 0 18-00
చింతపండు కొ.	65 00 81-00
నల్ల నువ్వులు	84-00 15 2
తెల్లనువ్వులు	150-00 174-00
వడ్లలు	38-00
పెద్ద కందిపప్పు	55-00 58-00
చిన్న కందిపప్పు	50-00 52-00
పెసరపప్పు	68 00 68-00
పెసరపప్పు	75-00 77-00
మినుపపప్పు	72 00 74 00
అముదాలు	66-00 67-80
లంకపిండి	42-00 44-00
ఇలాతిదాన చి. 1	84.00 89-00
యెర్ర నువ్వులు	13-00 14 -0
యెర్ర కొబ్బర్లు	
అల్లం	55-00 60-00
యెల్లిగడ్డ	50-00 60-00
వల్కునూనె	21-87
ధనియాలు	85 00 95-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు సంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

జనాభాలెక్కలలో షెడ్యూల్డుకులాల నమోదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఇటీవల సేకరించిన జనాభాలెక్కలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారి కులాలు, తెగలు నమోదు చేయలేదనడం వాస్తవం కాదు. ఆయారాష్ట్రాలు లేక జిల్లాలలోని షెడ్యూల్డుకులాలు, తెగలకు సంబంధించిన వారి కులంయొక్క పేర్లు జనాభా లెక్కల చిట్టీలో నమోదుచేయబడ్డాయి. కేంద్రదేశీయ వ్యవహారాల మంత్రి 1952 ఫిబ్రవరి 14న రాజ్యసభలో కులతత్వ నిర్మూలనపై వెల్లడించిన ప్రభుత్వ విధానం మేరకు 1961 జనాభా లెక్కల సేకరణలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారివి మినహాగా యితర తెగలు, కులాలు నమోదుచేయలేవ కేంద్ర దేశాంగ ఉపమంత్రిణి శ్రీమతి వయొలెట్ అల్వా యిచ్చిన లిఖితపత్రంలో శ్రీ వి.యల్. బాలాపాలి ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో పైసమాచారాన్ని తెలియచేశారు.

పబ్లిక్ రంగంలోని పారిశ్రామిక సంస్థలు

ఉత్తమ ఫలితాలు సాధించిన వాటికి రాష్ట్రపతి బహుమతులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 10

రాష్ట్రపతి బహుమతులిచ్చేందుకు గాను పబ్లిక్ రంగంలోని పారిశ్రామిక సంస్థలలో ఉత్తమకృషి సాగించిన వాటిని నిర్ణయించడానికి భారతప్రభుత్వం ఒకసంఘాన్ని నియమించింది.

పార్లమెంట్ సభ్యులు శ్రీ ఖండూభాయి దేశాయి యీసంఘానికి అధ్యక్షులు. సంఘంలో సభ్యులు వీరు. డా. ఎ.ఎస్. [illegible], ప్రణాళికాసంఘ సభ్యుడు, డా. డి.ఎస్. కొఠారి, విశ్వవిద్యాలయ గ్రాంటుల సంఘ అధ్యక్షులు, శ్రీ శ్రీరామ్ పారిశ్రామిక వేత్త, న్యూఢిల్లీ, డా. విక్రమ్ ఎ. సారాభాయి పారిశ్రామికవేత్త, అహమ్మదాబాదు, డా. భగవంతం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు, డా. జె. బాసు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్టు అండ్ వర్క్స్ అకౌంటెంట్స్, కలకత్తా.

ఈసంఘంయొక్క సమావేశం యిప్పటికే [illegible] ఆరుగురు [illegible] మంత్రి సూచనపై యీ బహుమతి పథకం ప్రవేశపెట్టబడింది.

వచ్చే [illegible]లో [illegible]

జరుగనున్న యత్న [illegible] లియవలసిన యేర్పాట్ల [illegible] చించుటకు [illegible] 13వ తేదీ సాయంత్రం హిమాయత్ నగర్ అసోసియేషన్ హాల్‌లో విశ్వయానంద యత్న కమిటీ సభ్యులు సమావేశ మవుతారు.

నగర వార్తలు

మున్నూరు కాపు యువక మండలి కార్యవర్గం ఎన్నిక

మున్నూరుకాపు యువక మండలి 1931-62 సంవత్సరమునకై ఎన్నికలు జరిగినవి. ఇందులో దిగువ సభ్యులు ఎన్నుకొనబడిరి.

శ్రీయుతులు వల్లె రాములు అధ్యక్షులు, టంగుటూరి అంజయ్య ఉపాధ్యక్షులు, అడిగెల రఘువీరచంద్రి ఉపాధ్యక్షులు, మార్కండేయ ఉపాధ్యక్షులు, భూపతి నర్సింహారావు ప్రధానకార్యదర్శి, పుంజరి శ్యాం నారాయణ అర్థసెక్రటరీ కార్యదర్శి, తీరం సుదర్శన్ కార్యాలయ కార్యదర్శి, యిసారపునర్సింగ్‌రావు కోశాధికారి మరియు (11) గురు కార్యనిర్వాహక సభ్యులుకూడ ఎన్నికైనారు.

ఆంజనేయ దేవాలయములో అన్నదానం

కామాటిపూర బేరూన్ దూద్‌బావులిలోని వ్యాపారస్తుల యాజమాన్యాన అక్కడి శ్రీ పాతాళ ఆంజనేయ దేవాలయ ప్రాంగణములో హనుమజ్జయంతి మహోత్సవ సందర్భమున యీనెల 8వతేదీ సాయంత్రము అన్నదానము జరిగినది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్ల సంఘము

ఈ మధ్య జరిగిన ఎన్నికలలో హైకోర్టుఅడ్వకేట్లసంఘానికి ఈదిగువ కార్యవర్గం ఎన్నికయినది:-

చల్లా రామారావు (అధ్యక్షుడు), జహాంగీరుఅలీ (ఉపాధ్యక్షుడు), పప్పు సూర్యనారాయణ మరియు జి. కృష్ణారెడ్డి (గౌ. కార్యదర్శులు), సాగి చిన వెంకటపతిరాజు (గౌ. లైబ్రేరియను) కొత్తూరి వేంకటరమణరావు (గౌ. కోశాధ్యక్షుడు), వల్లూరిపార్థసారథి వి. డి.కీర్తులు, వై.జి. కృష్ణమూర్తి వి కె.వైద్యా, గొల్లపూడి వేంకట్రామశాస్త్రి, ఇంటేటిసుబ్రహ్మణ్యం, జె.వి. కృష్ణశర్మ, ఐ. పాండురంగారావు, వి మాధవరెడ్డి, యన్. వెంకటరమణ కె. వెంకట్రామయ్య వి. సత్యనారాయణరాజుగార్లు (సభ్యులు),

కంటోన్మెంట్ బోర్డు ఎన్నికైన సభ్యులకు సత్కారం

నూతనంగా ఎన్నికైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సభ్యులు శ్రీయుతులు వి దేవరాజన్, పి, ఆర్. రాజలింగం, ఐ రామచంద్ర, కె. మల్లయ్య, డి. హీరాలాల్ నిన్న సికింద్రాబాద్‌జిల్లా కాంగ్రెస్ కమిటీ చేసత్కరించబడ్డారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. విశ్వనాథరావు సభకార్యక్షత వహించారు. శ్రీ వి. వి. గురుమూర్తి, శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం యీ సందర్భమున ఉపన్యసించారు. సికింద్రాబాద్ కంటోన్మెంటుపౌరులు కాంగ్రెస్ అభ్యర్థులనే ఎన్నుకున్నందుకు వారు అభినందించారు. శ్రీ వి. దేవరాజన్ ఉపన్యసించిన తర్వాత శ్రీ ఎమ్ సూర్యనారాయణ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

యుగోస్లావియాలో భారత రాయబారిగా డా. [illegible]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

[illegible] యుగోస్లావియాకు భారతరాయబారిగా నియమితులైనారని, ఆయన త్వరలోనే తమకొత్త పదవిని స్వీకరిస్తారని విదేశ వ్యవహారాలమంత్రిత్వశాఖ నేటిరోజు పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

రైల్వే వారోత్సవ వ్యాసం:

రైలు ప్రయాణీకులకు ఇతోధిక సౌకర్యాలు

సెంట్రల్ రైల్వే కృషి

శ్రీ డి. ఆర్. ఖన్నా
(సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్)

పంచవర్ష ప్రణాళికా సాఫల్యము నిమిత్తము, సరుకుల రవాణా సౌకర్యాల పెంపుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించబడుతున్నప్పటికీ, గూడ్స్‌బళ్లూ, ప్యాసింజరు బళ్ళ సంఖ్య శీఘ్రగతిని పెరుగుతున్నప్పటికీ, రైలు ప్రయాణాన్ని మరింత సుఖప్రదం చేయడానికి సెంట్రల్ రైల్వే పట్టుదలతో కృషి చేస్తోంది.

రైలు బళ్ళలో రద్దీని తగ్గించడానికీ, లక్షలాది రైల్వే ప్రయాణీకులకు ఇతోధికముగా సౌకర్యాలు కల్పించడానికీ సెంట్రల్ రైల్వే తీసుకున్న చర్యలను వ్యాసకర్త యిందులో వివరించారు.

ప్రణాళికాబద్ధముగా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న ప్రస్తుత సమయములో, రవాణాసౌకర్యాలు పెంపొందించడములో భారత రైల్వేలు వహించదగు ప్రముఖ పాత్రను గురించి వేరే చెప్పనక్కరలేదు. ద్వితీయ ప్రణాళికా కాలంలో శీఘ్ర గతిని పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపతలపెట్టినందున, సరుకుల రవాణాకు అత్యధిక ప్రాముఖ్యమివ్వవలసి వచ్చింది.

అందువల్ల, సెంట్రల్ రైల్వేలో రద్దీ ఎక్కువగా వున్న సెక్షనులలో అనేక సివిల్ ఇంజనీరింగు కార్యక్రమాలను ప్రారంభించవలసి వచ్చింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలములో సరుకుల రవాణా సౌకర్యాల పెంపుదలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చినంత మాత్రాన, ప్రయాణీకుల సౌకర్యాలను విస్మరించారను కోవడము పొరబాటు అవుతుంది. నిజానికి ప్రయాణీకుల సౌకర్యాలను పెంపొందించేందుకు రైల్వేలు చాలా శ్రద్ధ వహిస్తున్నాయి.

రైళ్ళలో రద్దీఎక్కువగా వుంటోందని రైల్వేలపై విమర్శవుంది అయితే ప్రయాణీకుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నందున రైళ్ళలో రద్దీ తగ్గించడానికి రైల్వేలు కృషి చేస్తున్నా పూర్తి విజయము సాధించ వీలులేక పోతోంది. రైలు ప్రయాణీకులసంఖ్యా వివరాలను పరిశీలిస్తే, యీ విషయం బోధపడుతుంది. సెంట్రల్ రైల్వేలో ప్రయాణీకుల సంఖ్య 6.6 కోట్లు. 1955-56 లో ఆసంఖ్య 26.4 కోట్లకు పెరిగింది. 1960-61 లో ఆసంఖ్య యించుమించు 33.6 కోట్లు వుంటుంది. అంటే, 1960-61 లో రైలు ప్రయాణీకుల సంఖ్య 1958-59వాటి సంఖ్యకు దాదాపు 5 న్నర రెట్లు తొలి పంచవర్ష ప్రణాళికఆఖరునాటి సంఖ్యకంటే 86 శాతం ఎక్కువ.

అదనపు రైలుబళ్లు

రైళ్ళలో రద్దీ తగ్గించడానికి ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలములో ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ నానాటికి పెరుగుతున్న ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణముగా అవిలేవని స్పష్టమవుతోంది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో అదనముగా 16 ప్రయాణీకుల రైలుబళ్ళను ప్రవేశపెట్టాలని సెంట్రల్ రైల్వే కార్యక్రమం వేసుకుంది.

వారానికి రెండుసార్లు నడిచే ఢిల్లీ-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌ను 1956 జులైనుంచి ప్రతిరోజూ నడుపుతున్నారు. ఎయిర్‌కండిషన్డు మొదటి తరగతి, మూడవ తరగతి పెట్టెలుండే డీలక్స్ ఎక్స్‌ప్రెస్ మద్రాసు-ఢిల్లీల మధ్య 1957 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదునుంచి ఆరాష్ట్రపు తీరస్థ జిల్లాలకు సూటిగా రవాణా సౌకర్యం వుండేటందుకు హైదరాబాదు-పూరీ ఎక్స్‌ప్రెస్‌ను 1957 అక్టోబరులో ప్రవేశపెట్టారు. మధ్యప్రదేశ్‌కు భోపాలు రాజధాని అయిన తరువాత 1957 నవంబరులో భోపాలు-విలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టారు వారానికి రెండుసార్లు నడిచే బొంబాయి-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌ను 1959 అక్టోబరు 1వ తేదీ నుంచి వారానికి మూడుసార్లు నడుపుతున్నారు. ఒక సంవత్సరం అనంతరం, వారానికి రెండుసార్లు నడిచే బొంబాయి-పూరీ (అలహాబాదు మీదుగా) జనతా ఎక్స్‌ప్రెస్, బొంబాయి-నాగపూర్ ఎక్స్‌ప్రెస్ బళ్ళను ప్రవేశపెట్టారు.

ద్వితీయ ప్రణాళికా కాలములో అదనపు ప్యాసింజరు బళ్లను కూడా ఎ.పి.-సికందరాబాదు, కాచీపేట-హైదరాబాదు కాకీపేట- బల్లార్షా, భుసావల్-భాల్కీ, పూనా-సికందరాబాద్-మహబూబ్‌నగర్, బీనా- కట్నీ సెక్షనులలో నడుపుతున్నారు.

యిబ్బందులలో ఎలక్ట్రిక్ రైలింజన్లు కొరత ఒకటి. ఈమధ్య తూర్పురైల్వే నుంచి కొన్ని ఎలక్ట్రిక్ రైలింజన్లు సెంట్రల్ రైల్వేకు వచ్చాయి. వాటిని ఇప్పుడు ఉపయోగిస్తున్నారు. జపాను నుంచి ఏడు రైలింజన్లకు ఆర్డరిచ్చారు. వాటిలో నాలుగు యింజన్లు అప్పుడే అందాయి. మిగిలినవి కూడా 1961 ఏప్రిల్‌లో వస్తాయి. చిత్తరంజన్‌లో పది రైలింజన్లు తయారవుతున్నాయి. ఈ సంవత్సరము ఆఖరులోగా అవి కూడా అందుతాయి.

రైళ్ళలో రద్దీ తగ్గించేందుకు తీసుకోబడుతున్న చర్యలలో మెయిల్, ఎక్స్‌ప్రెస్ బళ్ళలో రైలు పెట్టెల సంఖ్యను 12 నుండి 18 కి పెంచడం ఒకటి. ఇందువల్ల, లోంబాయి- కలకత్తా, ఢిల్లీ-మద్రాసుల మధ్య యీ బళ్ళలో రద్దీ చాలా వరకూ తగ్గింది.

తృతీయ ప్రణాళిక

సెంట్రల్ రైల్వే రూపొందించిన తృతీయ ప్రణాళికలో ప్రధాన ప్రతిపాదనలివి: బొంబాయి- సికందరాబాదులమధ్య, హైదరాబాదు-మద్రాసులమధ్య బొంబాయి-లక్నోల మధ్య ప్రతిరోజూ ఎక్స్‌ప్రెస్ బళ్లు నడపడం, బొంబాయి- ఢిల్లీలమధ్య వారానికి రెండుసార్లు జనతా ఎక్స్‌ప్రెస్ నడపడం, బొంబాయి-విజయవాడల మధ్య వారానికి రెండుసార్లు గూడా (మీటర్ గేజి) లమధ్య, మన్మాడ్-భోన్‌లమధ్య, మన్మాడ్-జాల్నాలమధ్య, పూనా-నాగపూర్‌ల మధ్య, బొంబాయి-మన్మాడులమధ్య, పూనా- షోలాపూర్‌లమధ్య ఇటార్సీ, భోపాల్‌లమధ్య, ఇటార్సీ-అలహాబాదు, అమ్రావతి- నాగపూర్, భోపాల్- అగ్రా కాంటోన్‌మెంటుల మధ్య, భోన్- జారామతీల మధ్య అదనపు పాసింజరు బళ్ళు నడపడం. అయితే, యివిశాశ్వతాలక ప్రతిపాదనలు మాత్రమే.

ప్రయాణీకుల సౌకర్యార్థం సెంట్రల్ రైల్వేలో ముఖ్యమైన మెయిలు, ఎక్స్‌ప్రెస్ బళ్ళలో (యితర రైల్వేలతోబాటు) పడక సౌకర్యంగల కొత్తరకం మూడవ తరగతి రైలు పెట్టెలు ప్రవేశపెట్టారు. అందులో, 75 మంది ప్రయాణీకులకు పడక సౌకర్యం వుంది.

1956 లో రైల్వేశాఖ స్వయంగా ఫలహార సౌకర్యాన్ని కల్పించే పథకం ప్రవేశపెట్టింది. మరికొన్ని కేంద్రాలకు ఆ పథకం విస్తృతం చేయబడింది, ఇందుకుగాను ఒక అనధికార సలహా సంఘంకూడా యేర్పాటు చేయబడింది.

ప్రయాణీకులు నామమాత్రపు ఛార్జిచెల్లించి, విలువైన వస్తువులను, దాచుకునేందుకు బొంబాయి (విక్టోరియా టెర్మినస్), పూనా స్టేషన్లలో లాకర్లు యేర్పాటు చేశారు.

రైలు చార్జీలో రాయితీ

క్రింద పేర్కొన్న వర్గాలకు సెంట్రల్ రైల్వే [illegible]లో రాయితీ సౌకర్యం కల్పిస్తోంది.

1. విద్యార్థులు (విదేశ విద్యార్థులతో సహా), 2. భారత స్కౌట్లూ, గైడ్లూ, 3. ఆటగాళ్ళు, 4. జాతీయ ప్రాజెక్టులు సందర్శించే రైతులూ, కార్మికులూ.

5. సమాజాభివృద్ధి పథకాలలో ఎల్లోనే స్వచ్ఛంద సేవకులు, 6. వృత్తి సంగీత, నృత్య, నాటక బృందాలు, 7. అఖిల భారత విద్యా, సాంస్కృతిక, సాంఘిక సంస్థలవార్షిక సమావేశాలకు హాజరయ్యే ప్రతినిధులు.

దసరా, దీపావళి, క్రిస్మస్ సెలవులలోనూ, జూలై నుంచి సెప్టెంబరు వరకూ భారతదేశంలోని పరత్వ

ఆంధ్ర ప్రదేశ్‌లో అనుబంధీకరణ పద్ధతి

యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలు కాలేజీల్ని అనుబంధించుకొనే విధానాన్ని యూనివర్సిటీ గ్రాంట్ల కమీషన్ ప్రశంసించింది.

మద్రాసు, ఢిల్లీల్లో అనుసరించబడుతున్న పద్ధతినికూడా కమిషన్ అభినందించింది. ఈ పద్ధతి దాదాపు సంతృప్తికరంగానే నడుస్తున్నందున యితర యూనివర్సిటీలు కూడా పద్ధతినే అనుసరించే విషయం ఆలోచించవచ్చునని యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ సిఫార్సుచేసింది.

అభివృద్ధి కార్యకలాపాలను వివరించే 4 చలన చిత్రాలను గత మాసపు రెండవ భాగములో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ జంటనగరాలలో (హైదరాబాద్ - సికింద్రాబాద్) ప్రదర్శించనుంది. వీటిని రాజధాని నగర పౌరులు 12 వందల మందికిపైగా తిలకించారు

తెలుగు హిందీ సాహిత్య పరిషత్తు

హైదరాబాదు, ఏప్రిల్ 10

ఏప్రియల్ 7 వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు వివేకవర్ధినీ కళాశాలలో తెలుగు హిందీ సాహిత్య పరిషత్తు అడహాక్ కమిటీ సమావేశం శ్రీ రామకృష్ణధూత్ అధ్యక్షతన జరిగెను. పరిషత్తు కార్యక్రమాన్ని గురించి వివరంగా చర్చ జరిగిన తరువాత హైదరాబాదు నగరంలో నాలుగు కేంద్రాలలో తెలుగు తరగతులను నడిపించుటకు నిశ్చయించడమైనది ఈ తరగతులు తెలుగురాని వారికి తెలుగు నేర్పించుటకు ఉద్దేశింపబడినవి ఈ తరగతులకు పాఠ్యక్రమమును నిర్ణయించుటకును, తరగతులను జయప్రదంగా నడుపుటకును శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ రామశర్మ, ఆర్.యం. జోషి, ఆంజనేయశర్మ, పాండురావు గార్లతో ఉపసంఘం నియమింపబడినది.

విశ్రాంతి కేంద్రాలకు వెళ్ళేదుకూచవుక తిరుగు ప్రయాణపు టికెట్లు అమ్ముతున్నారు. కొన్ని పరతులకు లోబడి అంధులకూ, కాన్సరు రోగులకూ, క్షయ రోగులకూ కూడా రైలు ఛార్జీరాయితీలు యిస్తున్నారు

1960 ఏప్రిల్‌నుంచి డిసెంబరు వరకూ 878 ప్రత్యేక రైలుబండ్లు నడిపారు, 50 క్రిస్మస్ స్పెషల్ రైలు బండ్లు నడిచాయి.

రైళ్ళ రాకపోకలు కూడా చాలా వరకూ నిర్ణీత ప్రకారం సాగాయి. ఈ రంగంలో యీ యేడు నిరుటికంటే పరిస్థితి చాలా మెరుగుగా వుంది.

ఇంకా, చాలా సాధించవలసివుందని గుర్తించడం జరిగినా, యింతవరకూ సాధించిన ఫలితాలు అనల్పమైనవి కావని చెప్పకతప్పదు.

మనం సాధించవలసిన లక్ష్యం యింకా సుదూరంలోనే వుండవచ్చు కాని, సరియైన పద్ధతులలో మనం పురోగమిస్తున్నందున, అనతికాలంలోనే ఆ లక్ష్యం సిద్ధించవచ్చు.

బోధన్ ఫ్యాక్టరీ జీపు దోపిడీకేసు దర్యాప్తు ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 10

బోధన్-కాన్సవాడలమధ్య యీనెల 6న జరిగిన దారుణమైన దారిదోపిడిలో దొంగలు రూ. 39 వేల రూపాయలు దోచుకోవటం జరిగింది. దోపిడి జరిగిన సమయంలో ఒకడు మృత్యువుతో పోరాడుతూ చికిత్సపొందుతున్నాడు. ఈ వ్యవహారాన్ని రాష్ట్రపోలీసు నేరపరిశోధనశాఖ దర్యాప్తుసాగించటం ప్రారంభించింది.

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. రంగస్వామిఅయ్యంగార్, నిజామాబాదు పోలీసు సూపరింటెండెంటు శ్రీ నికె రెడ్డి, రాష్ట్రపోలీసునేర పరిశోధనశాఖ సూపరింటెండెంటు శ్రీ శ్రీనివాసులునాయుడు, అపరాధపరిశోధకులు (డిటెక్టివులు) నేరంజరిగినస్థలాన్ని పరిశీలించారు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు అందిన సమాచారంప్రకారం యీక్రింది వివరాలు వెల్లడైనవి.

నిజాం సుగర్ ఫ్యాక్టరీకి చెందిన జీపు (నెం. ఎ.పి.జె. 267)లో 39వేల రూపాయలు (కరెన్సీ నోట్లు) బాన్స్‌వాడాలోనిసిబ్బందికిజీతాలుబట్వాడా చేయడానికి ఫ్యాక్టరీ ఉద్యోగులు తీసుకుపోతున్నారు. ఈజీపు నసురుల్లాబాద్‌కు చేరగానే బాన్స్‌వాడనుంచి ముగ్గురు దినికెదురువచ్చారు. వీరిలో యిద్దరివద్ద 12బోర్ గన్లు (తుపాకులు) వున్నవి. వీటిసహాయంతో జీపుమీదికి కాల్పులు సాగించటం జరిగింది. కాల్పుల ఫలితంగా ఒక తుపాకిగుండు జీపులోవున్న గుమాస్తా బలరాం అనే వానికి గుచ్చుకొన్న వెంటనే అతను మృతిచెందాడు. ఈ పరిస్థితులలో డ్రయివర్ జీపును ఆపకతప్పలేదు. దోపిడీదార్లు దానిని చుట్టవేసిరి. లోపలవున్న క్యాషియర్ ప్రాణదానం చేయుమని ప్రాధేయపడ్డాడు. అతనివద్దనున్న మొత్తం డబ్బుతీసుకొని జీపులో వున్నవారిని మాట్లాడకుండా నెమ్మదిగా వెళ్ళవలసిందని దొంగలు హెచ్చరిక చేశారు, గుర్జా, గార్డు క్యాషియర్, డ్రయివర్ పారిపోయే సమయంలో దొంగలు కాల్పులు సాగించారు. దానివల్ల ఆ ముగ్గురు గాయపడ్డారు. మిగిలినవారు ప్రమాదాలనుంచి బయటపడి దగ్గర గ్రామానికిచేరి జరిగిన సంఘటనను గురించి చెప్పారు. ఆ విషయం విన్న గ్రామస్థులు దోపిడీ జరిగిన చోటికి వచ్చి గాయాలతో బాధపడేవారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి చేర్చారు. ఇదంతా చూస్తేనారుముందుప్లానుతోదీనికిపాల్పడినట్లు అనుమానించ బడుచున్నది.

అఖిలభారత ధరల నిర్ణయ ద్వితీయ మహాసభ

హైదరాబాదు, ఏప్రిల్ 10

అఖిలభారత ధరలనిర్ణయ ద్వితీయ మహాసభ కాన్పూరులో యీనెల 22 నుంచి 25 వరకు జరుగుతుంది. ఈమహాసభ యెలాంటి రాజకీయాలకు సంబంధము లేనిది దీనిలో ప్రజల జీవితావసర వస్తువులకు సరసమైన ధరలు నిర్ణయించే విధానం రూపొందించబడగలదని తెలుస్తున్నది.

మెథడిస్టు ఉపాధ్యాయులకు గృహాలు

నిర్మించేందుకై 20 ఎకరాల భూమి స్వాధీన పరచుకొన్న వైనం

హైదరాబాదు, ఏప్రిల్ 10

మెథడిస్టు బాలుర బహుళార్థ సాధకోన్నత పాఠశాల యాజమాన్యము పాఠశాల ఉపాధ్యాయులకు గృహాలు నిర్మించేందుకయి లేగంపేటలో 20ఎకరాల భూమిని స్వాధీన పరచుకున్నది

ఉపాధ్యాయుల ప్రావిడెంట్ నిధియేగాక ప్రతిసంవత్సరము ఉపాధ్యాయ సంఘము నిధికయి కొంత మొత్తాన్ని పాఠశాల ప్రత్యేక నిధికి సమర్పించింది. సేవింగ్సు మరియు క్రెడిట్ సొసయిటీకు 40 000 వాటాధనము కలిగియున్నది.

హెచ్చు తరగతులకు ప్రతిరోజు ఉ॥ 10నుండి1, సా॥ 5నుండి6 గం॥ అడ్వాన్సు బుకింగ్

రాష్ట్రపతిచే బంగారు పతకంపొందిన

ఎల్. బి. ఫిలిమ్స్:

అనూరాధ

ఆంధ్ర ప్రదేశ్ గర్వించదగిన పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్

14 వ తేదీన ఉ॥ 10 గం॥ ప్రత్యేక ఆట.

జమరుద్ మహల్

హైదరాబాద్ లో

ఆటలు: 1-00, 4-00, 9-30 గం॥

ఏప్రిల్ 14నుండి ప్రారంభం

ప్రవేశ రేట్ల వివరములు:-
2-50, 2-00, 1-30, 0-74.

స్త్రీలకు అన్ని తరగతులలోను ప్రవేశము కలదు.

గమనిక:- ఎలక్ట్రిసిటీ నిర్బంధములకల్లా మరల తెలియచేయు వరకు సా॥ 6-30 ఆట వుండదు.

(Trupix) అన్నపూర్ణవిడుదల

14-4-61 శుక్రవారం సా॥ 3-30 నుండి వస్తున్నాడు

ఉత్తమ విషాదచిత్రమును తప్పక చూచి ఆనందించండి!

కళాదర్పణ్స్: రిక్షావాల

తా: జానీవాకర్, అనితాగుహ, రాధాకిషన్, కుల్‌దీప్, జగ్‌దేవ్, మినోముంతాజ్.

దర్శకత్వ: శంకర్ మెహత. సంగీతం: ఎస్. దత్తా.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

(TRUPIX) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి నూతనమైన నాలుగవ సంయుక్త వారం నేడే చూడండి

"పెళ్ళిలేకుండా బ్రతుకవచ్చు, ప్రేమలేకుండా బ్రతుకవచ్చు, కాని డబ్బులేకుండా బ్రతుకలేము. కాబట్టి కనీసం పాతికవేలైనా బ్యాంకులోవుంటే కాని నాతో పెళ్ళిమాట తలపెట్టవద్దు.

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

దర్శకుడు: ప్రత్యగాత్మ. నిర్మాత: ఎ. వి. సుబ్బారావు. సంగీతం: రాజేశ్వరరావు.

తా॥ నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, పద్మనాభం, కృష్ణకుమారి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య.

రమణ్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

Edited [illegible] Published by N. Narotham Reddy
[illegible] for the Gollakonda Publication Ltd Colk [illegible]
Printing Press Hyderabad (A. P.)